జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,

దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 87 విశాఖపట్నం ఆదివారం 12 డిసెంబరు 2021 8 పేజీలు వెల : 5.00


# పినాకా-ఈఆర్ రాకెట్ పరీక్ష సక్సెస్



పోఖ్రాన్, డిసెంబరు 11: పినాకా రాకెట్ వ్యవస్థకు చెందిన ఎక్స్‌టెండెడ్ రేంజ్‌ను ఇవాళ విజయవంతంగా పరీక్షించారు. రక్షణ మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని తెలిపింది. గత మూడు రోజుల నుంచి దశల వారీగా విజయవంతంగా టెస్టింగ్ సాగుతోంది. పోఖ్రాన్ ఫీల్డ్ రేంజ్‌లో ఈ టెస్టింగ్ జరిగింది. డీఆర్డీవో టెక్నాలజీ సాయంతో ప్రైవేటు ఇండస్ట్రీ ఆ రాకెట్ వ్యవస్థను డెవలప్ చేసింది. వివిధ రకాల సామర్థ్యం ఉన్న వార్‌హెడ్స్ తో పినాకా రాకెట్లను పరీక్షించామని, అన్ని ట్రయల్స్‌లోనూ సంతృప్తికరంగా ఫలితాలు వచ్చినట్లు రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పినాకా ఎంకే-ఐ రాకెట్ వ్యవస్థ సుమారు 40 కిలోమీటర్ల ఉన్న టార్గెట్‌ను ధ్వంసం చేయగలదు. అలాగే పినాకా-2 వేరియంట్ 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న టార్గెట్‌ను చిత్తు చేస్తుంది. ఇక పినాకా-ఈఆర్ రేంజ్‌ను మాత్రం ఇంకా వెల్లడించలేదు. అయితే వివిధ రేంజ్‌ల్లో ఉన్న టార్గెట్లపై 24 రాకెట్లను పరీక్షించినట్లు తెలిపారు.

# అమెరికాలో టోర్నడో బీభత్సం..

## 100 మందికిపైగా మృతి



టేనస్సీ: అమెరికాలో టోర్నడో బీభత్సం సృష్టించింది. కెంటకీ రాష్ట్రంలో టోర్నడో సృష్టించిన విలయానికి 100 మందికి పైగా మరణించారని గవర్నర్ ఆండీ బెషీర్ ప్రకటించారు. ఈ టోర్నడో కెంటికీ రాష్ట్ర చరిత్రలో అత్యంత తీవ్రమైనదన్నారు. టోర్నడోలతో భారీగా ఇళ్లు నేలమట్టం అయ్యాయి. దీంతో అక్కడ సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి.





# అంగరంగ వైభవంగా మాల్దీవులలో స్నేహా సంస్థల చైర్మన్ చిన్న కుమారుడు కటికల శ్రీకాంత్ పెళ్లి వేడుకలు...

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు చిన్న కుమారుడు కటికల శ్రీకాంత్ పెళ్లి వేడుకలు మాల్దీవులలో శనివారం ఘనంగా జరిగాయి. వధువు మాల్దీవులకు చెందిన ఇమాన్యుల్ విడ్జ్ జానార్కో విడ్జజ,సుసాన్ ప్రణత ల కుమార్తె జెన్నిఫర్ విడ్జజ. అమెరికాలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న శ్రీకాంత్ కటికల వివాహ వేడుకలలో వధూవరుల తల్లిదండ్రులు స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు,కటికల స్వర్ణ లత దంపతులతో పాటు స్నేహా సంస్థల ఎం డి కటికల క్రాంతి కుమార్ దంపతులు, కుటుంబ సభ్యులు, కొద్దిపాటి మిత్రులు పాల్గొనగా, బంధుమిత్రులు, స్నేహా సంస్థల సిబ్బంది, కటికల కుటుంబ సన్నిహితులు అందరూ జూమ్ వీడియో యాప్ ద్వారా పెళ్లిని వీక్షించారు. స్నేహా సంస్థల డైరెక్టర్ లు,మాస్టర్ కీ ఛానల్ ఎం డి జె బి రాజు,డైరెక్టర్ లు కెన్నిబాబు, ఆరేపల్లి రాజేందర్, నేరేళ్ల కోటేశ్వరరావు, రామకృష్ణ, కుసుమ భోగరాజు, డాక్టర్ ఓగూరి నాగేశ్వర రావు, లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగాల భీమారావు, పద్మాశర్మ తదితరులు జూమ్ యాప్ లో పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



# హరిద్వార్‌లో రావత్ చితాభస్మం నిమజ్జనం

హరిద్వార్: దివంగత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) బిపిన్ రావత్, ఆయన భార్య మధులిక రావత్ చితాభస్మాన్ని హరిద్వార్‌లోని పవిత్ర గంగాజలాల్లో శనివారంనాడు నిమజ్జనం చేశారు. రెండ్రోజుల క్రితం తమిళనాడులో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో రావత్ దంపతులు మృతి చెందడంతో వారి అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో ఢిల్లీలోని బ్రార్ స్క్వేర్ క్రిమిటోరియంలో

# సంక్రాంతి నుంచి దర్శనాల సంఖ్య పెంచుతాం: టీటీడీ చైర్మన్



తిరుమల: టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన అన్నమయ్య భవనంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. 'అన్నమయ్య మార్గాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. అన్నమయ్య మార్గంలో రోడ్డు, కాలినడక మార్గాలను నిర్మించి అందుబాటులోకి తీసుకొస్తాం. త్వరలోనే పూర్తిస్థాయిలో నివేదిక తయారు చేసి రోడ్డు, కాలినడక మార్గాలను నిర్మిస్తాం. 10 రోజులపాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తాం. కరోనా మార్గదర్శకాలు సడలించే అవకాశం ఉంటే సంక్రాంతి నుంచి దర్శనాల సంఖ్య పెంచుతాం. దర్శనాల సంఖ్య పెంపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాయాలని నిర్ణయించాం.తిరుపతిలో ప్రారంభించిన పిడియాట్రిక్ ఆసుపత్రిలో విజయవంతంగా హార్ట్ సర్జరీలు జరుగుతున్నాయి. నెల రోజుల్లో 11 మంది పిల్లల ప్రాణాలు కాపాడాం. పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నాం. పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రికి విరాళమిచ్చే దాతలకు ఆర్జిత సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని నిర్ణయించాం. హనుమ జన్మస్థలమైన ఆకాశగంగను విరాళాల ద్వారా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోవడంతో దెబ్బతిన్న ఆలయాలను పునరుద్ధరించేందుకు నిర్ణయం తీసుకున్నాం.శ్రీవారి ఆలయం ఎదురుగా నిర్మిస్తున్న పరకామణి భవనాన్ని త్వరలో ప్రారంభిస్తాం. (మిగతా 2లో..)

# అమిత్‌షాకు వ్యతిరేకంగా నాగాలాండ్‌లో భారీ నిరసనలు




కోహిమా: నాగాలాండ్‌లో ఆర్మీ కాల్పుల్లో 14 మంది చనిపోయిన వారం రోజుల తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా నిరసనలు హోరెత్తాయి. ఈ దారుణ ఘటనపై పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అబద్దాలు చెప్పారని, అందుకు ఆయన బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా సాయుధ బలగాల ప్రత్యేక హక్కుల చట్టాన్ని (ఏఎఫ్ఎస్‌పీఏ) చట్టాన్ని రద్దు చేయాలంటూ కూడా డిమాండ్ చేశారు. ఈ చట్టం హంతకులను కాపాడుతోందని ఆందోళనకారులు విమర్శించారు. అమిత్‌షాతో పాటు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను తగలబెట్టారు. ఎన్‌కౌంటర్ జరిగిన మోన్ ప్రాంతంలోనే శనివారం సాయంత్రం భారీ నిరసన చేపట్టారు. చనిపోయిన 14 మందిలో 12 మంది ఓటింగ్ అనే గ్రామానికి చెందిన ఒకే కుటుంబంవారు. వీరంతా కోన్యాక్ అనే గిరిజన తెగకు చెందినవారు కావడంతో ఓటింగ్ గ్రామంలో కోన్యాక్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ ఉపాధ్యక్షుడు హోనాంగ్ కోన్యాక్ మాట్లాడుతూ "మాకు సానుభూతి వద్దు. న్యాయం కావాలని అడుగుతున్నాం. పార్లమెంట్ సాక్షిగా అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆయన మాటలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాలి. అలాగే ఏఎఫ్ఎస్‌పీఏ చట్టాన్ని కూడా రద్దు చేయాలి. 14 మంది మృతులకు న్యాయం జరిగే వారకు మా పోరాటం ఆపబోం" అని డిమాండ్ చేశారు. కాగా, పార్లమెంట్‌లో అమిత్‌షా ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై బీజేపీ మిత్రపక్షమైన నేషనలిస్ట్ పీపుల్స్ పార్టీ తీవ్రంగా ఖండించింది. అమిత్‌షా అబద్దాలు చెప్పారని విమర్శలు గుప్పించింది. ఇక ఏఎఫ్ఎస్‌పీఏ చట్టాన్ని రద్దు చేయాలంటూ నాగాలాండ్ ముఖ్యమంత్రి నెఫ్యూ రియో సహా మేఘాలయ ముఖ్యమంత్రి కొన్రాడ్ సంగ్మ డిమాండ్ చేశారు. త్రిపుర బీజేపీ యూనిట్ సైతం నాగాలాండ్ ఘటనను నరమేధంగా అభివర్ణించింది. నాగాలాండ్ ఘటన అనంతరం పార్లమెంట్‌లో అమిత్‌షా మాట్లాడుతూ సైనికులు సిగ్నల్ ఇచ్చినప్పటికీ వాహనం ఆపకుండా ముందుకు కదలడంతో ఉగ్రవాదులనే అనుమానంతో కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. అయితే తమకు అలాంటి సిగ్నల్ ఏం రాలేదని, తమ వాహనంపై ఉద్దేశపూర్వకంగానే సైనికులు కాల్పులు జరిపినట్లు జవాన్ల కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి తెలిపారు.




స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in




## మానవహక్కులను చట్టబద్ధ పాలన(రూల్ ఆఫ్ లా)తో రక్షించాలి

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లాబాషా

ఒంగోలు : మానవహక్కులను చట్టబద్ధపాలన(రూల్ ఆఫ్ లా) తో రక్షించాలని వివరిస్తూ,.మనమంతా తోటి వారిని గౌరవించడం, దానితో పాటు వారికి అండగా నిలిచి, సహాయసహకారాలు అందించాలని, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లాబాషా కోరారు. ప్రపంచ మానవహక్కుల దినోత్సవం సంధర్భంగా, ఒంగోలు నగరంలోని, జె.పి శాంతి నికేతన్ బ్లైండ్స్ స్కూల్ లో,హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ప్రకాశం జిల్లా కార్యదర్శి డాక్టర్. ఏల్చూరి ప్రసాద్ ఆధ్వర్యంలో, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లాబాషా ముఖ్యఅతిథిగా హాజరై బ్లైండ్ విద్యార్థులకు స్వీట్లు పంచి, మానవహక్కుల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. మానవహక్కుల గురించి వివరిస్తూ, నిరంకుశత్వానికి,అణచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్టచివరి మార్గంగా,తిరుగుబాటును ఆశ్రయించకుండావుండాలంటే, మానవహక్కులను చట్టబద్ధపాలన(రూల్ ఆఫ్ లా) తో రక్షించాలని వివరిస్తూ,.మనమంతా తోటి వారిని గౌరవించడం, దానితో పాటు వారికి అండగా నిలిచి, సహాయసహకారాలు అందించాలని కోరారు.ముఖ్యముగా మానసిక రుగ్మతలకు లోనైన వారికి అండగా నిలవాలని కోరారు.అనంతరం బ్లైండ్ విద్యార్థులకు కోసం నిత్యావసరాలు అందజేశారు.

## ఎప్పుడు వస్తారో..!, ఎప్పుడు వెళ్తారో..?! ఆ వైద్యశాల తెరిచేదెన్నడో..?



వేటపాలెం(ఒంగోలు) : వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని, ఇమామ్ నగర్‌లో 2012లో బీడీ కార్మికుల సంక్షేమం నిధి వైద్యశాల, ఏర్పాటు చేశారు. ఒక వైద్యుడు, ఒక ఫార్మసిస్టు, ఇద్దరు మల్టీ పర్పస్ ట్రైనింగ్ స్టాఫ్ ఉంటారని సమాచారం.కానీ వాస్తవానికి ఒక్కరే తప్ప ఎవరూ కనిపించరు..? వైద్యుడు అయితే ఎప్పుడు వస్తారో..!, ఎప్పుడు వెళ్తారో..?! కూడా తెలియదు. వైద్యుడి ఫోన్ నెంబరు ఇచ్చేందుకు కూడా.. ఆ ఒక్కరు అసహనం వ్యక్తం చేస్తుంటారు.గట్టిగా అడిగితే, మా డాక్టర్ ఎవరికి ఫోన్ నెంబర్ ఇవ్వొద్దన్నారని, నిర్లక్ష్యంగా సమాధానం చెపుతారు.పాత్రికేయులు వెళ్ళినా కూడా, ఏం రాసుకుంటారో.. రాసుకోండి..!, ఏం చేసుకుంటారో చేసుకోండి..?!, ఆయన ఫోన్ నెంబర్ అయితే ఇవ్వమని ముఖం మీదే ఆ ఒక్కడు చెప్పేస్తాడు. అవసరమైతే ఘర్షణ కు సిద్ధమైనట్లు పాత్రికేయులతో సైతం, అవమానకరంగా మాట్లాడుతూ, కనీస గౌరవ ఇవ్వరు. వైద్యశాల అందించే వైద్య సేవలపై మరియు సంక్షేమ పథకాలు, స్కాలర్షిప్ల విషయమై వివరాలు దొరకటం కష్టమే. సమాజంలో ప్రజలకు మేలు చేసేందుకు, కృషి చేసే పాత్రికేయులకు సరైన గౌరవం, సమాధానం లేనప్పుడు, సామాన్య ప్రజలను, ఏ స్థాయిలో పట్టించుకుంటారో, ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అసలే అనారోగ్య సమస్యలతో, బాధపడే బీడీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు,ఎప్పుడు వెళ్ళినా వైద్యశాలలో, వైద్యులు ఉండట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ఒక్కడు.. ఏవో రెండు మూడు రకాల బిళ్ళలు ఇస్తారని..., వైద్యులు మాత్రం అందుబాటులో లేకపోవడం వల్ల, ఇబ్బంది అవుతుందని..., వైద్యుడు అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరుతున్నారు.

## జీఎస్టీ పెంపునకు నిరసనగా వస్త్ర వ్యాపారుల ర్యాలీ!



చీరాల(ఒంగోలు) : వస్త్రాలపై జిఎస్టీని ఐదు నుండి పన్నెండు శాతానికి పెంచడాన్ని నిరసిస్తూ, చీరాలలో వస్త్ర వ్యాపారులు, శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంజీసీ మార్కెట్ నుండి మొదలైన ఈ ర్యాలీ, పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది. పెంచిన జీఎస్టీని తగ్గించాలని, వస్త్ర వ్యాపారులు డిమాండ్ చేశారు.టెక్సటైల్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్ని లీలాధరరావు, ఈ ఆందోళనా కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసలే కరోనా వల్ల వస్త్ర వ్యాపారం పూర్తిగా దెబ్బతిందని, ఏ పరిస్థితుల్లో వస్త్రాలపై జిఎస్టీని పెంచితే, ఇక వ్యాపారులు కోలుకోలేరని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని లీలాధరరావు కోరారు. పెద్ద సంఖ్యలో వస్త్ర వ్యాపారులు,ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

## మాల్దీవులలో స్నేహ సంస్థల చైర్మన్ చిన్న కుమారుడు కటికల శ్రీకాంత్ పెళ్లి వేడుక దృశ్యాలు



## రాజీ మార్గమే రాచ మార్గం.. లోక్ అదాలత్ చక్కని వేదిక: జిల్లా జడ్జి జి. రామకృష్ణ




మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : రాజీ మార్గమే రాచ మార్గమని, రాజీ కుదుర్చుకునే అవకాశాలున్న కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామకృష్ణ సూచించారు.శనివారం ఉదయం 10:30 గంటలకు న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జిల్లా జడ్జి మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలో 90 వేల కేసులకు పైగా వివిధ కోర్టులలో పెండింగు దశలోనే ఉన్నాయని , వాటిలో 13 వేల 344 కేసులు రాజీ చేసుకోవడానికి ముందుకు వచ్చిన కేసులుగా తాము గుర్తించామన్నారు.ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయం,డబ్బు వృధా చేసుకోకూడదనే ఉద్దేశంతో లోక్ అదాలత్ లు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్నా యన్నారు. అయితే ఈ లోక్ అదాలతో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వహణ కేసులు, వైవాహిక సంబంధమైన కేసులు, మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీ చేయదగ్గ కేసులను పరిష్కరించుకోవచ్చని జిల్లా జడ్జి తెలిపారు. ప్రధానంగా ఈ లోక్ అదాలత్ పెద్ద మనసుతో క్షమించి రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారమయ్యే విధంగా చూస్తుందని అన్నారు. సివిల్ తగాదాలో రాజీ మార్గం ద్వారా పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా వెనుకకు తీసుకునే అవకాశముందని ఆయన తెలిపారు. దీనిని కక్షిదారులు న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకులు, విద్యుత్, తదితర అధికారులు, ప్రజలు మరింతగా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. పట్టు విడుపు ధోరణులతో స్నేహ పూరిత వాతావరణంలో ఒకరినిఒకరు క్షమించుకొనే మనస్వత్వంతో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. తగాదాలు పడనీ బార్యాభర్తలే ఈ భూప్రపంచంలో ఎక్కడా ఉండరని, మాట మాటా రావడం ఎంతో సహజమని వాటినే తీవ్రంగా పరిగణించి గొడవలు పడి పచ్చని సంసారాన్ని చిన్నాభిన్నం చేసుకొని దంపతులు విడాకులు తీసుకొని విడిపోయేందుకు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడం ఎంత మాత్రం తగదని ఆయన అన్నారు. మానవ స్వభావం లో సహజంగా ఉండే ' నేను ' ' నా మాట నెగ్గాలి ' అనే అహంకారపూరిత ధోరణులే అత్యధిక వివాదాలకు ముఖ్య కారణమన్నారు. సారీ..క్షమించు..తప్పు చేశా..దయచేసి మన్నించు ... అనే మాటలు కుటుంబ బాంధవ్యాన్నీ తిరిగి నిలబెడతాయన్నారు. న్యాయవ్యవస్థ, పోలీసులతో అవసరం లేనివిధంగా ప్రశాంతమైన జీవనం గడపడం పౌరునికి ఒక భాగ్యం అని జిల్లా జడ్జి పేర్కొన్నారు.కక్షిదారులు చిన్నచిన్న కేసుల కోసం సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ ద్వారా సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులను కూడా తిరిగి పొందవచ్చన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నతమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టు ల్లో లేని కేసులను ప్రీ లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రీ-లిటిగేషన్ విషయాల్లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలన్నారు. అలాగే, ఇన్సూరెన్స్, బ్యాంక్, చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కోసం ఏవైనా సలహాలు, సూచనలు కావాల్సి వస్తే న్యాయ సేవాధికార సంస్థను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఎ.నరసింహామూర్తి , తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కె. సీతా రామకృష్ణారావు, పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ ఛైర్మెన్ డాక్టర్ ఎం. రామకృష్ణ, కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. రాజారామ్ , మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మెహర్ ప్రసాద్, మచిలీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, మచిలీపట్నం డి ఎస్పి మసూమ్ బాషా, రాబర్ట్సన్ పేట, చిలకలపూడి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రుద్రరాజు భీమరాజు, రాజులపాటి అంకబాబు, పలువురు సీనియర్ న్యాయవాదులు, కక్షిదారులు ఇన్సురెన్స్ కంపెనీల అధికారులు పాల్గొన్నారు.

## యస్ .జి.ఎస్ కాలేజీ ముందు ఎస్ఎఫ్ఐ నాయకు లు అర్ధనగ్న ప్రదర్శన




జగ్గయ్యపేట 11డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిది:జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్.జి.ఎస కళాశాలలో విద్యార్థులు మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కాలేజీ గేటు ముందు అర్ధనగ్నంగా ధర్నా నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా అధ్యక్షు, కార్య దర్శిలు ఎం. సోమేశ్వర రావు , సి. హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా వేల మందివిద్యార్థులను తీర్చిదిద్దిన కళాశాలను ప్రవేటికరణ చేయడం ద్వారా పేద విద్యార్థులకు విద్య దూరం అవ్వల్సిన పరిస్థితి నెలకొందిని వారు అన్నారు. ఇప్పటికయ్యేను రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థలును యధావిధిగా ఎయిడెడ్ కళాశాలలుగా నడపాలని డిమాండ్ చేశా రు.ఈరోజు ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో మూలం గా ప్రైవేట్ కళాశాలగా మారిపోయిందని, ఎస్.జి.ఎ స్ కళాశాల ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలగా కొనసా గించాలని విద్యార్థులు మరియు ఎస్ఎఫ్ఐ నాయ కులు అర్ధనగ్న ధర్నా చేసారని అన్నారు.గడిచిన ఎ నిమిది రోజులుగా శాంతియుత నిరసన చేస్తున్న సరే స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదని ఇప్ప టికైె నా వారు స్పందించి ఎస్.జి.ఎస్ కళాశాల ఎయిడెడ్ కళాశాలగా కొనసాగించే విధంగా ప్రభుత్వం జి.ఓ ర ద్దు చేసుకొని ఎయిడెడ్ కళాశాల గా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. లేనియెడల స్థానిక ఎ మ్మెల్యే ఇంటిని కూడాముట్టడిస్తామనివిద్యార్థిసంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోపినాయక్, జగ్గయ్యపేట మండ ల కార్యదర్శి ఎస్. ప్రణయతేజ, విద్యార్థిని, విద్యార్థు లు నర్మదా, కల్యాణి, జాహిదా, ప్రత్యుషా, శ్రావణి, త్రివే ణి, నవ్య, రాజు, వంశీ, పవన్ సాయి, ప్రదీప్, చంద్ర మోలి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నుంచి దర్శనాల సంఖ్య పెంచుతాం: టీటీడీ చైర్మన్

(మొదటి పేజీ తరువాయి)

పరకామణిలో చిల్లర నాణేల ప్యాకింగ్‌కు రూ.2.80 కోట్లతో యంత్రాలు కొనుగోలు చేస్తున్నాం. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెనుకబడిన ప్రాంతాల్లోని గిరిజనులు, మత్స్యకారులను తీసుకొచ్చి దర్శనాలు చేయించాలని నిర్ణయించాం. శ్రీ వేంకటేశ్వర నామకోటి పుస్తకాలను ప్రచురించాలని నిర్ణయించాం. కళ్యాణకట్ట క్షురకులకు పీస్ రేట్ రూ.11 నుండి రూ.15 కు పెంచాలని నిర్ణయించాం. ఎఫ్ఎంస్ కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో కమిటీ వేశాం. కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు టీటీడీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. సీఎం హామీ మేరకు టీటీడీలో పనిచేసే కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో కలిపాం. కాంట్రాక్టర్ కింద పని చేసే కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ లో కలపలేం. ఇప్పటి దాకా టీటీడీకి ప్రత్యేకమైన ఐటీ వింగ్ లేదు. టీటీడీ ఐటీ వింగ్ కోసం అర్హత కలిగిన ఉద్యోగులతో ప్రత్యేక టీటీడీ ఐటీ వింగ్ ఏర్పాటు చేస్తాం' అని చైర్మన్ వైవీ సుబ్బారెజడ్డి అన్నారు.

## హరిద్వార్‌లో రావత్ చితాభస్మం నిమజ్జనం

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం నిర్వహించారు. రావత్ దంపతుల చితాభస్మాన్ని వారి కుమార్తెలైన క్రితిక, తరణి శనివారం ఉదయం సేకరించారు. అనంతరం హరిద్వార్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున ప్రజలు హాజరై 'అమర్ రహే' నినాదాలతో హోరెత్తించారు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ కూడా ఈ రిట్యువల్‌లో పాల్గొన్నారు. జనరల్ రావత్ సేవలు చిరస్మరణీయమని, ఆయన లోని లోటు ఎప్పటికీ భర్తీ కాదని అజయ్ భట్ పేర్కొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శిగా వెంకటేశ్వర రాజు



చిలకలూరిపేట..(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో దేనువకొండ వెంకటేశ్వర రాజు ని చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఆయన నియామక పత్రాన్ని నియోజకవర్గ అధ్యక్షులు మాదాసు పృథ్వీరాజ్ ( సాయి ) , కోస్తాంధ్ర ల జిల్లాల అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు , నాదెండ్ల మండల అధ్యక్షుడు ఏనుగుకొండ శ్రీనివాసరావు,చేతుల మీదగా అందుకున్నారు . ఈకార్యక్రమంలో చిలకలూరిపేట మండల అధ్యక్షుడు మహేంద్ర , బీసీ నాయకులు పుట్టా నాగేశ్వరావు , బత్తుల శ్రీనివాసరావు , విద్యార్థి విభాగం నాయకులు , యువజన నాయకులు పాల్గోన్నారు...

## పునీత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)ఎటువంటి ఆసరా లేని వృద్ధులకు సహాయం చేయటం మా అదృష్టంగా భావిస్తున్నామని పునీత్ వెల్ఫేర్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ జానకి రామయ్య తెలిపారు. శనివారం చిలకలూరిపేట పట్టణంలోని నరసరావుపేట రోడ్డు నందుగల సాయి ప్రశాంతి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో స్థాపించిన సొసైటీ ద్వారా నరసరావుపేట మరియు పలు ప్రాంతాలలో వైద్య శిబిరాలు, తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తదానం, కరోనా సమయంలో ప్రజలకు వైద్య సేవలు అదేవిధంగా అనాథలు, వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు ఝాన్సీ, అగస్టీన్, సాయి ప్రశాంతి వృద్ధాశ్రమం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల పై శివలీలమ్మదే మొదటి స్పందన



కావలి డిశంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి : వర్షం నష్టాలపై తొలి సారిగా స్పందించింది జలదంకి జెడ్ పిటిసి శివలీలమ్మ. మండలంలో జరిగిన భారీ నష్టాల పై ప్రత్యేక నిధులు యాభై లక్షలు యుద్ద ప్రాతిపదికన మంజూరు చేయాలని జెడ్ పి ఛైర్మన్ అరుణమ్మని కోరారు. ఎప్పుడు మౌనం గా ఉండే శివలీలమ్మ పరిషత్ తొలి సమావేశంలోనే ఇలా స్పందించి అందరి దృష్టిని ఆకర్షించారు. భవిష్యత్తు సమావేశాలలో శివలీలమ్మ పాత్ర ఎలా ఉ ండబోతుందో...

## వ్యాపారం లో కామరాజు కి ఎమ్మెల్యే ఆశీస్సులు



కావలి డిశంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి :ఇప్పటి వరకు రాజకీయాలలో విజయం సాధిస్తూ వచ్చిన మాజీ కౌన్సిలర్ , వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పందిటి కామరాజు వ్యాపార రంగంలో విజయం సాధించాలని యమ్ యల్ ఎ ప్రతాప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో కామరాజు నెలకొల్పిన పుష్పా ఫాస్ట్ ఫుడ్ ని ప్రతాప్ రెడ్డి ప్రారంభించి ఆశీర్వదించారు. ఆయనతో పాటు డి.యస్.పి ప్రసాద్, ఆర్ టి సి డి.యమ్ హరి తదితరులు పాల్గొని అభినందించారు. పూర్తి గా నార్త్ ఇండియన్ వంటకాలతో ఆరితేరిన వారితో వివిధ రుచులకు నిలయం గా ఏర్పాటు చేసినట్లు కామరాజు తెలిపారు.



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 11: గన్నవరం మండలం కేసరపల్లి తాతినేని సత్యనారాయణ కుమారుడు వివాహం సందర్భంగా నిర్వహిస్తున్న సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం గౌరవ శాసన సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ నూతన వధూవరుల అశ్వీరదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేత



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)ఎన్నార్టీ సెంటర్ లో ఉన్న సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో శనివారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. సొసైటీ సభ్యులు పల తోటి విజయ్, రాకేష్ ఆర్థిక సహకారం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిదులుగా ఏజిపి దాసరి చిట్టిబాబు, ఏ.ఎస్సై ప్రసాద్ నాయక్ హాజరై మాట్లాడారు. చిట్టి బాబు మాట్లాడుతూ సొసైటీ ద్వారా ప్రతి నెల రెండు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్తమంలో జ్ఞానేశ్వరి అర్బన్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ ఆదక్షురాలు దాసరి ధనలక్ష్మి, ఉపాధ్యక్షులు గెరా యాకోబు. పలతోటి వినయ్ కుమార్, చుక్క అశోక్, బెజ్జం రవి, కుల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



భీమవరం డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో పార్కుల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేశామని బీవీ రాజు పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని పార్క్ బయట హాకర్స్ జోన్ త్వరలోనే ఏర్పాటు చేస్తామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం పార్కు బయట వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఇందులో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. పార్కుకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇటీవల కాలంలో నాచువారి సెంటర్లో వ్యాపారాలు బాగా పెరిగాయని ప్రజలకు కొనుగోలు శక్తి మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు. పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. హాకర్ జోన్ కు సంబంధించి మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ తయారుచేసిన మ్యాపులు పరిశీలించి ఒక దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 1వ, 2వ, 3వ పట్టణాలలో ఉన్న ప్రతి పార్కును అన్ని వసతులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణ ప్రజలకు పార్కులు ఆహ్లాదాన్ని పంచే విధంగా తీర్చిదిద్దుతామని శాసనసభ్యులు తెలిపారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం:మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) రక్తదానం చేయడమంటే ప్రాణదానంతో సమానమని, ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ఆరోగ్యవంతులు రక్తం దానం చేసేందుకు ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. శనివారం పట్టణంలోని యేసుక్రీస్తు దివ్యశాంతి నిలయం ఫాస్టర్ నందమూరి క్రిష్టర్ ఆధ్వర్యంలో,ఏపీ వైద్య విధాన్ పరిషత్ నరసరావుపేట వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, ఏపీయస్ ఆర్టీసీ డిపో మేనేజర్ యన్.సుజాతలు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మానవుడే మాధవుడు, అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని, రక్తదాతలు ఎవరైనా రక్తాన్ని దానంచేసి, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. రక్తదానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.శాంతినిలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రక్తదాన కార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదుకోవడమే కాక ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు శాంతినిలయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రక్తదానం ఏర్పాటుచేసి, మరో నలుగురు ప్రాణాలు కాపాడే కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు.వైద్య విధాన పరిషత్ డాక్టర్ కె యస్ దయానిధి మాట్లాడుతూ చాలా మందికి శరీరంలో సరిపడా రక్తం లేక బాధపడుతూ బ్లడ్ బ్యాంకు లకు ఆశ్రయిస్తుంటారు. ఆపదలో ఉన్న సమయంలో వారికి సరిపోయే రక్తం అందక ప్రాణాలను కోల్పోతున్నారు.అలాంటి వారికి రక్తదాన శిబిరాలు చేదోడువాదోడుగా నిలుస్తున్నాయన్నారు. ఫాస్టర్ క్రిష్టర్ మాట్లాడుతూ శాంతి నిలయం ఆధ్వర్యంలో 8 వ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు.రక్తదాన శిబిరంలో 150 మందికి పైగా రక్తం దానం చేశారు.కార్యక్రమంలో ప్రముఖులు చుక్కా విన్సెంట్ పాల్,వైద్య విదాన్ పరిషత్ సిబ్బంది, శాంతి నిలయం ఫాస్టర్లు, విశ్వాసులు,రక్తదాతలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు చట్టాలను పునరుద్ధరించాలి

### వృత్తి పరిరక్షణకు ఐక్య పోరాటాలు అవశ్యం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 11:విజయవాడ రూరల్, నున్న లో ఎపిడబ్ల్యుజెఎఫ్ సమావేశంలో జర్నలిజం వృత్తికి భద్రత కల్పించే చట్టాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ ఆంజనేయులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించడంతో జర్నలిస్టు చట్టాలు కనుమరుగయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏదైనా సమస్యపై జర్నలిస్టులు కోర్టును ఆశ్రయించాలంటే ఏ చట్టం ప్రకారం కేసు వేయాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్నలో ఫెడరేషన్ గన్నవరం నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం జరిగింది. సీనియర్ జర్నలిస్టు ఎన్ ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ, సమాజానికి మీడియా అవసరం ఎంతైనా ఉందని, ఆ మీడియాలో కీలకపాత్ర పోషించే జర్నలిస్టులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో గతానికి, నేటికీ అనేక మార్పులు వచ్చాయని, ఆ క్రమంలో వృత్తి పరిరక్షణకు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో చట్టాల పునరుద్ధరణ, అర్హులైన అందరికీ అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులను సాధించుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ, జర్నలిస్టులంతా సమస్యల పరిష్కారానికి ఏకతాటిపైకి రావాలని సూచించారు. అనంతరం గన్నవరం నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, పెడరేషన్ గన్నవరం గౌరవాధ్యక్షుడుగా ఎన్ శ్రీనివాసరావు, అధ్యక్షుడుగా ఎస్ బాలస్వామి, ఉపాధ్యక్షుడుగా కె అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎం సురేష్, సంయుక్త కార్యదర్శిగా బాబు, కోశాధికారిగా మక్బుల్, సభ్యులుగా ఎన్ ఏడుకొండలు, కె నాగేశ్వరరావు, సీహెచ్ కిశోర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జె వెంకటప్పయ్య, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఆర్ అచ్యుతరావు, ఏపీ బీజేపీ రాష్ట్ర నాయకులు కే మునిరాజ్, జీవీ రంగారెడ్డి, గ్రామీణ విలేకరుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్కే లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు చట్టాల రద్దు రైతుల చారిత్రాత్మక విజయం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 11:బాపులపాడు మండలం రంగన్న గూడెం లో జరిగిన విజయోత్సవ సభలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు. మాట్లాడుతూ సాగు చట్టాల రద్దు కోసం 13 మాసాలుగా ఆందోళన నిర్వహిస్తున్న రైతుల ఉద్యమానికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టి, డిమాండ్ల పరిష్కారానికి లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చిన నేపథ్యంలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామం లో ఈ రోజు ఉదయం స్థానిక రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘాల సమితి కార్యవర్గ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల ఉద్యమానికి తలొగ్గి మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడమే కాకుండా, పంటల మద్దతు ధర నిర్ణయించేందుకు ఏర్పాటు చేసే కమిటీ లో ప్రభుత్వ అధికారులు, నిపుణులతో పాటు రైతుల సంస్థ అయిన సంయుక్త కిసాన్ మోర్చా సభ్యులకు ప్రాతినిధ్యం ఇవ్వటం, విద్యుత్ సవరణ బిల్లు 2020 లో రైతుల పై ప్రభావం చూపే అంశాలపై సంయుక్త కిసాన్ మోర్చా నేతలు, సంబంధీకుల తో చర్చించిన తర్వాతే పార్లమెంటులో బిల్లు తిరిగి ప్రవేశ పెడతామని కేంద్ర ప్రభుత్వం రైతులకు పంపిన లేఖలో ప్రస్తావించడం అభినందనీయం అన్నారు. ఈ ఆందోళన విరమణ తాత్కాలికమేనని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను జనవరి 15న సమీక్షిస్తామని ఒక వేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రైతుల ఆందోళన తిరిగి ప్రారంభిస్తామని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటించిన విషయాన్ని రైతులందరూ గుర్తుంచుకోవాలన్నారు. రైతుల ఉద్యమంలో మరణించిన 700 మంది రైతుల కుటుంబాలకు వెంటనే పరిహారం ఇవ్వాలని, చట్టాలను రద్దు చేసినప్పటికీ మరో మార్గం ద్వారా వీటిని తమపై ప్రభుత్వం రుద్ద వచ్చునని రైతుల అనుమానిస్తున్నారు అని ఆ అనుమానాలు తీర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మొత్తంమీద రైతులు ఆందోళన పై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం ముమ్మాటికీ రైతుల జాతీయ సంస్థ అయిన సంయుక్త కిసాన్ మోర్చా ఘనవిజయం అన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, స్థానిక రైతుల సంఘాల సమన్వయ సమితి నేతలు కసుకుర్తి అర్జునరావు, తుమ్మల దశరథరామయ్య, కనకవల్లి శేషగిరిరావు, మొవ్వ వేణుగోపాల్, అలుగుల ఆనంద్ బాబు, పుసులూరు శ్రీనివాసరావు, మంద పాటి రాంబాబు, మొవ్వ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొరకటం అదృష్టం - ఆర్.బి.కె చైర్మన్ కావూరి.రమణారెడ్డి



చీరాల(ఒంగోలు) : రైతు సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొరకటం అదృష్టమని,చీరాల మండల ఆర్.బి.కె చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, రైతుసంక్షేమం కోసం ఎమ్మెల్యే కరణంబలరాం, ఆయన తనయుడు కరణం వెంకటేష్ లు, చేస్తున్న కృషిని వివరిస్తూ, రైతుల సమస్యలు చెప్పిన వెంటనే సత్వరం పరిష్కరిస్తున్న నేతలు దొరకటం అదృష్టమన్నారు.ఈ సమావేశంలో మండల సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారిణి సుమతి, మరియు బోర్డుసభ్యులు, గ్రామస్థాయి ఆర్ బి కె అధికారులు హాజరైయ్యారు. ఈ సమావేశంలో కొన్ని తీర్మానాలు చేశారు. ఈపురుపాలెం రెవెన్యూ పరిధిలో, గిరిజన రైతుల భూమిని ఆన్లైన్ చేసే విధంగా, సుమారుగా వేయి ఎకరాలు సాగుభూమి ని ఆన్లైన్ చేయవలసిందిగా తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు. పలు సమస్యలు ఎమ్మెల్యే కరణం బలరాం దృష్టికి, యువనేత వెంకటేష్ బాబు ల దృష్టికి తీసుకెళ్ళి, పరిష్కారం చేస్తానని చైర్మన్ తెలియజేశారు.

## మత్య సంపదను పెంపోందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతేకశ్రద్ధ తీసుకుంటుంది: వసంత కృష్ణప్రసాద్



మైలవరం డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి:మత్య శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు ఇబ్రహీంప ట్నం మండలం ఫెర్రి, తమ్మలపాలెం వద్ద గల కృష్ణానది లో చేపల ఉత్పత్తిని పెంపొందించడం కోసం మత్య శాఖ వారు ఏర్పాటు చేసిన చేప పిల్లలను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు స్థానిక ప్రజాప్రతినిధులు, నా యకులు, అధికారులతో కలిసి శనివారం నాడు కృ ష్ణానది లో వదిలారుషుమారు 10 లక్షల చేప పిల్లల ను ఒకేసారి కృష్ణానది లో విడుదల చేశారుపెద్ద మె త్తం లో చేప పిల్లలను కృష్ణానదిలో వదిలి మత్య సం పదను పెంపోందించడం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమం లో మత్య శాఖ జెడి లాల్ మహ్మద్ ,ఎ డి చక్రాణి, రాష్ట్ర డైరెక్టర్ లంకె దేవకుమారి, యంపిపి పాలడుగు జోత్న దుర్గా ప్రసాదుజడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాం బాబు , మునిసిపల్ కౌన్సిలర్ లు, స్థానిక నాయకు లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా పి సురేష్ పదవి బాధ్యతలు



నందిగామ డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి:నం దిగామ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై1 గా పి సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ఖచ్చితత్వాన్ని పా టిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండాఉ ంటానని పత్రికా ముఖంగా తెలిపారు.

## తూప్రాన్‌లో దొంగల బీభత్సం

తూప్రాన్, డిసెంబరు 11 : తూప్రాన్ పట్టణ పరిధిలో శుక్రవారం రాత్రి దొంగలు తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా బీభత్సం సృష్టించారు. ఏకంగా ఎనిమిది ఇళ్ల తాళాలు పగులగొట్టి భారీగా నగదు, ఆభరణాలు, వస్తువులను అపహరించారు. బాధితుల వివరాల ప్రకారం తూప్రాన్ పట్టణంలోని కింది వాడకట్టు శ్రీరాంనగర్ కాలనీకి చెందిన పంబళ్ల భారతి, మంద స్వరూప, తలారి సావిత్రి, కాస యాదగిరి ఇళ్లకు తాళాలు వేసి తమ బంధువుల ఇంటికి వెళ్లారు. రాత్రి సమయంలో దుండగులు ఈ నాలుగు ఇళ్లలో 120 తులాల వెండి, 8 గ్రాముల బంగారం, రూ.97 వేల నగదు, పట్టాదారు పాసు పుస్తకాలు చోరీ చేసుకెళ్లారు. కూలీ పనులు చేసుకుని జీవించే కుటుంబాల ఇళ్లలో చోరీలు జరగడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్సీ కాలనీలోనూ మరాఠీ బాలమణి, నాగరాజు, పర్శ యాదగిరి ఇళ్లలో దుండగులు చోరీలకు పాల్పడ్డారు. బాలమణి, నాగరాజు ఇంట్లో రూ.1,08,000 నగదు, కిలో వెండి, అరతులం బంగారం చోరీకి గురైంది.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 12, డిసెంబరు 2021

## వినియోగం ఎందుకు పెరగలేదు?

మహమ్మారి ముందు సంవత్సరాలలో కంటే కొవిడ్ నష్టాల నుంచి ఆర్థిక వ్యవస్థ కోలుకుంటుందని భావిస్తున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రజలు వివిధ సరుకుల, సేవలను ఎందుకు తక్కువగా వినియోగించుకుంటున్నారు? అల్పాదాయం, ఉద్యోగాలు కోల్పోవడం, అధిక ధరలు, వ్యాపారాల మూసివేత, పొదుపుపై పెరిగిన శ్రద్ధ మొదలైనవి అందుకు ప్రధాన కారణాలు. ఇవన్నీ దేశ జనాభాలో అత్యధికులకు వర్తిస్తాయనడంలో సందేహం లేదు. మన ఆర్థిక వ్యవస్థ కరోనా కష్టాల నుంచి బయటపడిందా? రెండంకెల వృద్ధిరేటు దిశగా వడివడిగా సాగుతుందా? 2021-22 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో ఆర్థిక పురోగతి విషయమై 'కేంద్ర గణాంక సంస్థ' (సిఎస్ఓ) అంచనాలు ప్రభుత్వానికి ఉత్సాహజనకంగా ఉన్నాయి. ఈ రెండో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 8.4 శాతంగా ఉందని సిఎస్ఓ పేర్కొంది. ఈ అంచనాను అధిక్షేపించవలసిన అవసరమేమీ లేదు. గత ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికం వృద్ధిరేటు -7.4 శాతం ప్రాతిపదికన తాజా వృద్ధి రేటును అంచనా వేసినప్పటికీ కొట్టివేయవలసిన అవసరమేమీ లేదు. అంతేకాదు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి త్రైమాసికం వృద్ధిరేటు 20.1 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ నిరుత్సాహపడవలసిన అవసరం లేదనే నేను భావిస్తున్నాను. పన్నుల వసూళ్లు, ఈ- వే బిల్లుల, రైల్వే సరుకుల రవాణా, విద్యుత్ వినియోగం, యూపీఐ పరిమాణం మొదలైన అంశాలలో స్పష్టమైన వృద్ధి కనిపించడం ప్రభుత్వానికి అమిత సంతృప్తి నిస్తోంది. అయితే అవి అంకెలు మాత్రమే. అభివృద్ధికి నిజమైన కొలబద్ద ప్రజల సుఖ సంతోషాల పెరుగుదల కదా. మరీ ముఖ్యంగా అనియత రంగంపై ఆధారపడిన ప్రజల స్థితిగతులు ఏ మేరకు మెరుగుపడ్డాయి? దీనిపై సమాచారం లేదు. ఆ అభాగ్యులను పట్టించుకుంటున్నామా? వారి శ్రేయస్సుకు పాలకులు చేపట్టిన చర్యలేమిటి? ఇవి చాలా గంభీరమైన ప్రశ్నలు. ఆర్థిక వ్యవస్థ కష్టకాలం తీరిపోయిందని ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్న ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు ఆ మన తోటి పౌరుల గురించి ఇప్పటికైనా పట్టించుకుంటారా? ఆర్థిక శాఖ సరే, ఇతర మంత్రిత్వ శాఖల అధికారులు, పాలక పక్షం ఎంపీలు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ప్రజల్లో ఆనందోత్సాహాలు ఎందుకు వెల్లి విరియడం లేదు? సిఎస్ఓ అంచనాలు పతాక శీర్షికల్లో ప్రజలను అలరించాయి. అయితే ఒకటి రెండు రోజుల్లోనే ఆ అంచనాల సందడి సమసిపోయింది వాటి స్థానంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, టొమాటోలు, ఉల్లిపాయల ధరలు చర్చనీయాంశాలయ్యాయి! ప్రజలు ఎక్కువగా కొనుగోళ్ళు చేయడం లేదని, వారి వినియోగం తగినంతగా లేదని సిఎస్ఓ అంచనాలు స్పష్టం చేశాయి. అభివృద్ధి ప్రధాన చోదకశక్తులలో వ్యక్తిగత వినియోగం ఒకటి. మన జీడీపీలో దాదాపు 55 శాతం ఈ వినియోగం నుంచే లభిస్తుందనేది ఒక వాస్తవం. కొవిడ్ మహమ్మారికి ముందు సంవత్సరాల (2018-19, 2019-20)లోనూ, ఆ మహమ్మారి బారిన పడ్డ ఆర్థిక సంవత్సరం (2020-21)లోనూ, ఆర్థికం కోలుకుంటున్నదని భావిస్తున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2021 22)లోనూ ప్రజల వ్యక్తిగత వినియోగం తీరుతెన్నులు ఎలా ఉన్నాయో చూడండి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి, రెండవ త్రైమాసికాలలో ప్రజల వ్యక్తిగత వినియోగం వరుసగా (అంకెలన్నీ కోట్ల రూపాయలలో) 17,83,611బీ 19,48,346గా ఉంది. ఇది, 2019-20 మొదటి రెండు త్రైమాసికాలలో ఉన్నదాని (20,24,421బీ 20,19,763) కంటే తక్కువగా ఉండడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఆరునెలల్లో మొత్తం వినియోగం (27,31,957) 2018-19 ఆర్థిక సంవత్సర మొదటి ఆరునెలల మొత్తం వినియోగం (38,37,625) కంటే తక్కువ. అలాగే 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల మొత్తం జీడీపీ (68,11,471), 2019-20 ఆర్థిక సంవత్సర మొదటి ఆరు నెలల మొత్తం జీడీపీ (71,28,238) కంటే తక్కువ చెప్పవచ్చినదేమిటంటే మహమ్మారి ముందు సంవత్సరాల ఆర్థికాభివృద్ధి స్థాయికి మళ్ళీ చేరుకోవడానికి మనం ఇంకా చాలా దూరం పయనించవలసి ఉంది. మహమ్మారి ముందు సంవత్సరాలలో కంటే కొవిడ్ నష్టాల నుంచి ఆర్థిక వ్యవస్థ కోలుకుంటుందని భావిస్తున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రజలు వివిధ సరుకుల, సేవలను ఎందుకు తక్కువగా వినియోగించుకుంటున్నారు? ప్రజల వ్యక్తిగత వినియోగం ఎందుకు పెరగడం లేదు? ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. అవన్నీ దేశ జనాభాలో అత్యధికులకు వర్తిస్తాయనడంలో సందేహం లేదు. ఇవీ ఆ కారణాలు: తలసరి ఆదాయం ప్రాతిపదికన ప్రజలు చాలా పేదలుబీ ప్రజలకు తక్కువ ఆదాయాలు ఉన్నాయిబీ ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారుబీ ప్రజలు తమ వ్యాపారాలను మూసివేశారుబీ ప్రజలకు తక్కువ వినియోగార్హ ఆదాయం మాత్రమే ఉందిబీ అధిక ధరల కారణంగా ప్రజల కొనుగోళు తగ్గిపోయాయిబీ ప్రజలు గతంలో కంటే ఎక్కువగా పొదుపు పాటిస్తున్నారు. ప్రజల వ్యక్తిగత వినియోగంలో పెరుగుదల లేక పోవడానికి పైవన్నీ కారణాలే అని నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను. అత్యధిక ప్రజలకు స్వల్ప ఆదాయాలు మాత్రమే ఉన్నాయని, చాలా మంది తమ ఉద్యోగాలను కోల్పోయారని, అధిక పన్నుల (ఇంధనం పన్నులు, జీఎస్టీ రేట్లు) కారణంగా అత్యధికులకు తక్కువ వినియోగార్హ ఆదాయం మాత్రమే ఉందని, చాలా వ్యాపార సంస్థలు మూత పడ్డాయని అధికారిక, అనధికారిక సంస్థలు సేకరించిన సమాచారం స్పష్టం చేసింది. కరోనా వైరస్ భయంతో చాలా మంది మున్నెన్నడూ లేని విధంగా తమ డబ్బును ఆదా చేసుకుంటున్నారు. 'నాకు గానీ, నా కుటుంబ సభ్యులలో ఎవరికైనా గానీ కరోనా సోకితే మేం ఏం కావాలి?' అనే భయం చాలా మందిని అమితంగా పీడిస్తోంది. అటువంటి చాలా మంది వ్యక్తులు, వారి కుటుంబాలతో నేను మాట్లాడాను. వారి భయం నిజమైనది. ఎందుకంటే ప్రభుత్వం ప్రతి రోజూ ప్రకటిస్తున్న గణాంకాల ప్రకారమే దేశ వయోజనులలో కేవలం 50.8 శాతం మంది మాత్రమే ఇంతవరకు వాక్సిన్ రెండు డోసులు వేయించుకున్నారు. 85.1 శాతం మంది మొదటి డోసు మాత్రమే తీసుకున్నారు. అసలు ఎలాంటి టీకాలు వేయించుకోని వయో జనులు 15 కోట్ల మంది ఉన్నారు. బాలలకు ఇంతవరకు టీకాలు వేయలేదు. నగరాలు, పట్టణాలలో ప్రజా జీవనం మళ్ళీ సందడి సందడిగా సాగిపోతోంది. వివాహ వేడుకలు చాలా ఆడంబరంగా జరుగుతున్నాయి. విమానాలలో విహార యాత్రలకు వెళ్లుతున్నారు. మాల్స్ వ్యాపారాలు మళ్ళీ పుంజుకున్నాయి.. ఇది ఇండియా. అయితే భారత్ అంటే గ్రామీణ భారతం చాలా దిగాలుగా ఉంది. వైరస్ మళ్ళీ ఎక్కడ విరుచుకు పడుతుందోనని గ్రామీణులు భయపడుతున్నారు. తీవ్ర వ్యాకులతతో వారు కాలం వెళ్ళదీస్తున్నారని చెప్పక తప్పదు. ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం ఏం చేస్తోంది? సరఫరాలకు ప్రాధాన్యమిచ్చే చర్యలు చేపడుతోంది. సరఫరాలు పెరిగితే సమస్యలు పరిష్కారమవుతాయా? సరఫరాలకు దీటుగా డిమాండ్ పెరిగితేనే సత్ఫలితాలు సమకూరుతాయి. ఇదొక ఆర్థిక సూత్రం. డిమాండ్ మందకొడిగా ఉంటే ఉత్పత్తిదారులు, పంపిణీదారులు ఉత్పత్తిని తగ్గిస్తారు. ఆటోమోబైల్స్, ముఖ్యంగా ద్విచక్రవాహనాల రంగంలో సంభవిస్తున్న పరిణామాలే అందుకు నిదర్శనాలు. సరైన మార్గాంతరమేమిటి? డిమాండ్‌ను పెంపొందించడమే. మోదీ ప్రభుత్వం ఈ మార్గాన్ని అనుసరించడం లేదు. పైగా దాన్ని అపహసిస్తోంది. పెట్రోలియం ఉత్పత్తులు, మరికొన్ని సరుకులపై పన్నులు తగ్గించాలని, పేదలకు నగదు బదిలీ చేయాలని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక ఉద్దీపనలు ఇవ్వాలని నేను మొదటినుంచీ ప్రభుత్వానికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. నా విజ్ఞప్తులు అన్నీ చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందమైపోయాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఎటువంటి ఫలితాల నిస్తున్నాయి? సంపన్నులు కుబేరులు అయ్యారు. పేదలు నిరుపేదలు అయ్యారు! మోదీ సర్కార్ బధిర ప్రభుత్వమే కాదు, మూర? ప్రభుత్వం కూడా! కనుకనే సిఎస్ఓ అంచనాలకు సంబరపడిపోతోంది!!

# అసలు దోషి 'పబ్లిక్ ఆర్డర్'!




'చట్టం నిర్దేశించిన విధంగా తప్ప మరొక విధంగా వ్యక్తికి గల జీవించే హక్కును గానీ, అతనికి గల వ్యక్తి స్వేచ్ఛను గానీ హరించరాదు' అని రాజ్యాంగ అధికరణ 21 స్పష్టం చేసింది. ఇందుకు భిన్నంగా పౌరుల ప్రాణాలు తీసేందుకు 'సాయుధ దళాల ప్రత్యేకాధికారాల చట్టం' ఒక కొత్త నియమాన్ని రచించింది. దీని ప్రకారం కేవలం శాంతిభద్రతలకు విఘాతం అని అనుమానిస్తే చాలు తుపాకీ పేలవచ్చు. సామాన్యుడు రాలవచ్చు. జీవించే హక్కును నిర్జీవం చేసి రాష్ట్రాలను నిస్సారం చేసి, రాజ్యాంగాన్ని నిశ్చేష్టను చేసే ప్రాణాంతక చట్టం అది. పద్నాలుగు మంది అమాయకుల ప్రాణాలు తుపాకులకు బలయ్యాయి. ఇది, ప్రజలను చంపే అధికారం ఎవడిచ్చాడ్రా అని గొంతు చించుకుని అరవవలసిన సమయం. నాగాలాండ్ మనదేశంలో అంతర్భాగం. అక్కడి జనం మన జనం. అది సరిహద్దు యుద్ధసీమ కాదు. పోరాటం చేస్తే గీస్తే అదెవరో ఇంకెవరో. ప్రస్తుత కాలం కాల్పుల విరమణ ఒప్పందాలకు రజతోత్సవాలు జరిగే సందర్భం. అదే ఊపులో కల్లోలిత ప్రాంతం అని ప్రకటించే గెజిట్ నోటిఫికేషన్లు కూడా పాతికో యాభయ్యో వచ్చి ఉంటాయి. కాల్పుల విరమణ నిజమా కల్లోలం నిజమా? చట్టం అనే ఒక ఒరలో రెండు కత్తులు ఉంటాయా? అమాయకులు చస్తారు. ఆర్మ్‌డ్ ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ చట్టం అనే తుపాకి గొట్టం నుంచి ప్రత్యేకాధికారం బుల్లెట్టయి ప్రాణం తీస్తుంది. మనకు జీవించే హక్కు ఉందిబీ అరచి గీపెట్టే హక్కు ఉందిబీ అందరం సమానమే -మనకు ఉన్న మూడు కీలకమైన హక్కులివి. ఈమూడింటిని స్వర్ణత్రికోణ పౌరహక్కులు అని ముద్దుగా పిలుచుకుంటాం. మనకు సమానత ఎంత ఉందో మిగతా హక్కుల ఉనికి కూడా అంతే అని అర్థం కావడం లేదు. రాజ్యాంగం రాసుకుని సంతకాలు చేసిన సిరా తడి ఇంకా ఆరనే లేదు. అప్పుడు చేసిన ఒక సవరణ మరణశాసనం అయి కూర్చున్నది. అది తొలి సవరణ కావడం ఒక అద్భుతం. రాజ్యాంగం రాసుకున్న తొలి వార్షికోత్సవాన్ని మనం తొలి మరణ సవరణతో జరుపుకున్నాం! ఇంకా పార్లమెంటే ఏర్పాటు కాలేదు. అప్పటికీ రాజ్యాంగరచనా సభగానే కొనసాగుతుండగానే రాజ్యాంగ మాతాపితరులైన ఆ గౌరవనీయులైన సభ్యులే, రెండు కొత్త ప్రాణాంతక పదాలను జొప్పించారు. ఆ రెండు పదాలే పబ్లిక్ ఆర్డర్. అవి ప్రజలను పశువుల్ని చేసి బలిచ్చే పాశుపతాస్త్రాలు అవుతాయని అనుకోలేదేమో. పబ్లిక్ ఆర్డర్ ప్రయోగిస్తే చాలు నోళ్లు మూతపడాల్సిందే. అందాకా వాక్‌స్వాతంత్ర్యం పైన లేని కొత్త పరిమితిని పబ్లిక్ ఆర్డర్ పేరున తెచ్చిపెట్టి గొంతు నులిమే వీలును ఆ మహానుభావులే కల్పించారు. 1951 నాటి ఆ తొలి సవరణ ప్రతిధ్వని 2021లో నాగాలాండ్‌లో అమాయకుల గుండెల్లోకి దూసుకుపోయిన గుండ్లలో సన్నగా వినపడింది. పబ్లిక్ ఆర్డర్ పేరుతో వాక్ స్వాతంత్ర్యపు నోరుకు మాస్కు కడితే సరిపోదు. కనుక కొత్త సవరణ అవసరం అయింది. అది 42వ రాజ్యాంగ సవరణ. 1976లో వచ్చింది. నోళున్నవారు జైల్లో, నోళ్లు మూసుకున్నవారు పార్లమెంట్‌లో ఉన్న అత్యవసర పరిస్థితి అది. రాజ్యాంగాన్ని ఛిన్నాభిన్నంచేసే మార్పులు గీర్పులు చేర్పులు చేసిన సవరణ అది. వాక్ స్వేచ్ఛకు మరణశాసనమైన మొదటి సవరణకు సుప్రసిద్ధ న్యాయకోవిదుడు ఉపేంద్ర బక్షీ రెండో రాజ్యాంగం అని నామకరణం చేశారు. ఇక నలభై రెండో సవరణను మూడో రాజ్యాంగం అనాలో లేక మరే పేరుతో పిలవాలో మనం తేల్చుకోవాలి. జనం ఇందిరను ఓడించి జనతా పార్టీకి పట్టంకడితే వారు 42వ సవరణలో దారుణాలు ఎన్నింటినో తొలగించారు కానీ, పబ్లిక్ ఆర్డర్ మందుపాతరను మాత్రం అట్లాగే దాచి పెట్టారు. మన రాజ్యాంగం కేంద్ర రాష్ట్రాలకు మూడు జాబితాల ద్వారా అధికారాలు పంచింది. కేంద్రజాబితాలో 2-ఎ అనే ఎంట్రీని చేర్చింది. ఇది నాగాలాండ్ అమాయకులంత అమాయక అక్షర సముదాయం. దీనిలో మరణ తీవ్రత అప్పుడు ఎవరికీ అర్థం కాలేదు. 2వ ఎంట్రీలో నౌకా సైనిక విమాన దళాలు యూనియన్ కు చెందిన ఇతర సాయుధ దళాలు అని ఉంది. అంటే వీటిపైన కేంద్రానికి మాత్రమే శాసనిక పాలనాధికారాలు ఉంటాయి. రాష్ట్రాలకు ఉండవు. 1976లో 42 సవరణ ద్వారా 2-ఎ ఎంట్రీని జొప్పించారు. రాష్ట్రాలలో సివిల్ పవర్స్‌కు 'సాయం' చేసేందుకు కేంద్రప్రభుత్వ అదుపులో ఉండే సాయుధ సైనిక దళాలను ఏ రాష్ట్రంలోనైనా ఎప్పుడైనా మోహరింపచేయడం, ఆ విధంగా మోహరించిన ఆ దళ సభ్యుల అధికారాలు, ప్రత్యేకాధికారాలు, బాధ్యతలు (ఇది ఉత్త ఊతపదం మాత్రమే) నిర్ణయించే అధికారం కేవలం కేంద్రానిదే అని 2%-ఎ సూచిస్తోంది. ఇక్కడ ఫెడరిలిజం అనే పదార్థం నిరర్థకమైపోయింది. నిజానికి శాంతి భద్రతలు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన అంశం. కాని దేశ సమగ్రత, సమైక్యత అనే అందమైన అవసరాలు ఉన్నాయి కనుక ఎక్కడైనా రాష్ట్ర ప్రభుత్వం అదుపు చేయలేని కల్లోలాలు సంభవించినపుడు ఈ విధంగా తూటా 'సాయం' చేయడానికి వీలు కల్పించే నియమాలవి అని నమ్మించి నచ్చజెప్పారు. ఆ మాటలు జనం ప్రాణాలు తీసే తూటాలని ఆ సైనిక దళాల తుపాకులు పేలి జనం చస్తున్నపుడన్నా అర్థం కావాలి కదా. 42వ సవరణ 1976లో వచ్చింది కానీ, మనం సాయుధదళాల ప్రత్యేకాధికార చట్టాన్ని 1958లోనే తెచ్చుకున్నాం. దాన్ని అడపాదడపా సవరించుకుంటూనే ఉన్నాం. ప్రతి సవరణ ప్రభుత్వ అధికారాలను, సైనికదళాల అధికారాలను పెంచేదేనని అర్థం చేసుకోవాలి. ప్రజల కోసం వారి బతుకు కోసం చేసే సవరణలు చాలా అరుదుగా ఉంటాయని తెలియడమే అసలైన జ్ఞానం. ఈ సాయుధ దళాల ప్రత్యేకాధికారాల చట్టంలో ఏడు సెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ఏడోదాన్ని తొలగించారు. ఆరింటిలో అత్యంత భయానకమైనా అమాయకంగా కనిపించే దేశరక్షణ నియమాలు మూడు, నాలుగో సెక్షన్లలో ఉన్నాయి. మూడో సెక్షన్ ప్రకారం గవర్నర్ గాని, కేంద్రపాలిత ప్రాంత అడ్మినిస్ట్రేటర్ గానీ, కేంద్రప్రభుత్వం గానీ దేశంలోని ఏ ప్రాంతాన్నయినా కల్లోలిత ప్రాంతంగా రాజపత్రంలో రాజముద్రతో ప్రకటించవచ్చు. ఇక్కడ జాగ్రత్తగా గమనిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ముఖ్యమంత్రి, మంత్రివర్గం, శాసనసభకు గానీ ఏ పాత్రా లేదు. అయ్యా మాకు శాంతిభద్రతలను రక్షించడం చేతగావడం లేదు, మీరొచ్చి కాపాడండి అని ఎవ్వరూ తీర్మా నం చేయనక్కరలేదు. గవర్నర్ కూడా కేంద్రం మాట విని కల్లోలిత ప్రాంతం అని గుర్తించలేదనుకోండి. అప్పుడు నేరుగా కేంద్ర హోం మంత్రి నోటిఫై చేస్తారన్నమాట. అంటే కేంద్ర హోంమంత్రికి అత్యంత తీవ్రమైన అధికారాలనిచ్చి రాష్ట్రాలను సామంతరాజులుగా మార్చే ఫెడరల్ వ్యతిరేక నియమం అన్నమాట ఇది. అంతటితో అయిపోలేదు. ఈ కల్లోలిత ప్రాంతంలో ఎంత కల్లోలం సృష్టించవచ్చో నాలుగో సెక్షన్ చెబుతోంది. కమిషన్ చేయబడిన అంటే నియుక్తుడైన ఏ అధికారి గానీ, వారంట్ అధికారి గానీ, నియుక్తుడు కాని అధికారి గానీ (ఇదీ అధికారాల విపరీత విస్తరణ అంటే... అంటే అతను నియుక్త అధికారి కాకపోయినా ఫరవాలేదట) ఇంకా, ఆ సాయుధ దళంలో వీరితో సమానమైన హోదా ఉన్న ఏ అధికారి అయినా సరే పబ్లిక్ ఆర్డర్ కోసం అవసరం అని అభిప్రాయపడితే చాలు, మొత్తం అధికారం అతడి తుపాకి గొట్టంలోకి వచ్చేస్తుంది. ఎవరైనా చట్టం ఉల్లంఘిస్తున్నారని అతడు అనుకుంటే చాలు, ఒక తగిన హెచ్చరిక చేస్తే సరిపోతుంది. ఆ విధంగా తగిన హెచ్చరిక చేసిన తరువాత ఇక చూస్కోండి.. కాల్పులు జరపవచ్చు. మరేరకంగానైనా బలప్రయోగం చేయవచ్చు. చంపాలనుకుంటే చంపనూవచ్చు. కల్లోలితప్రాంతంలో చట్టం ఉల్లంఘించినా, అయిదుగురి కన్నా ఎక్కువమంది కనిపించినా, లేదా వారిలో ఎవరైనా తుపాకులు ధరించినా, లేదా తుపాకుల వంటి ఆయుధాల వలె ఉండే వాటిని ధరించినా కాల్చిపారేయవచ్చు. ఇదిగో ఇక్కడ ఉంది ప్రజలను చంపే అధికారం. వారంట్ లేకుండా బంధించే అధికారం, సోదా చేసే అధికారం కూడా పుష్కలంగా ఇచ్చేస్తుంది ఈ సెక్షన్. సైనికులకు సరిహద్దుల్లో శత్రువులను చంపే అధికారం ఉంటుంది. కాని సాయుధులకు సొంత పౌరులను చంపే అధికారాన్ని తుపాకి గొట్టాలకు ఇచ్చేస్తోంది ఈ చట్టం! దీన్ని చేసే అధికారం 42వ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఇచ్చింది 1976 నాటి పార్లమెంటు. పౌరహక్కుల వారూ మానవహక్కుల వారు వెంటనే బ్యానర్లు పట్టుకుని బయలుదేరకుండా మరో అద్భుత నియమం ఈ చట్టంలో ఉంది. అదే ఆరో సెక్షన్. ఈ విధంగా గొట్టాలూ చట్టాలూ ఉపయోగించి జనం ప్రాణాలు తీసినా సరే, ఈ చట్టం కింద అధికారం వినియోగించిన లేదా వినియోగించినట్టు కనబడిన ఎవ్వరి మీద కూడా ప్రాసిక్యూషన్ కానీ, దావా కానీ, మరే ఇతర సృజనాత్మక ప్రొసీడింగ్స్ కానీ ప్రారంభించే అధికారం ఎవ్వరికీ లేదు. ఇందులో ఒక 'తప్ప' కూడా ఉంది. అదేమంటే కేంద్రం ముందస్తు అనుమతితో తప్ప. కేంద్ర చట్టం, కేంద్రం నియమించిన సాయుధ దళాల వారి గొట్టం. కేంద్రం నియమించిన సాయుధ దళ సభ్యుడు, ఏదో ఒక రాష్ట్రంలో కల్లోలప్రాంతం అని కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతంలో రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తిని చంపితే, ఆ వీరకిశోరాన్ని విచారించారో లేదో అని తేల్చే అధికారం కూడా కేంద్రం గుప్పిట్లోనే ఉంది. మరెవరికీ లేదు. అయిదో సెక్షన్ గురించి కూడా కొంత చెప్పుకోక తప్పదు. ఈ చట్టం కింద ఎవరినైనా కేంద్ర సాయుధ దళాధికారి అరెస్టు చేస్తే కనీస ఆలస్యంతో దగ్గరలోని ఇంచార్జి పోలీసు స్టేషన్‌కు అప్పగించాలట. ఈ నియమం వాడక పోవడం వల్ల వాడిపోయింది. పబ్లిక్ ఆర్డర్ అనే పదాన్ని ఒకడెవడో కనిపెట్టాడు. అతనో నక్కజిత్తుల బ్యూరోక్రాట్ అయి ఉంటాడు. ఆ మహానుభావుడి ముందు ఈ న్యాయశాస్త్రాలు ఎందుకు పనికొస్తాయి? కనుక ప్రజలను చంపే అధికారం ఎవడిచ్చాడ్రా అనే నా ప్రశ్నకు నాకు దొరికిన సమాధానం 'పబ్లిక్ ఆర్డర్'. మనకు జీవించేహక్కును రాజ్యాంగం ఇచ్చిందనుకుంటున్నారేమో, అదివ్వలేదు. చట్టం ప్రకారం వ్యవస్థాపితమైన నియమాల ద్వారా తప్ప మరోరకంగా మన ప్రాణాలు, మన వ్యక్తి స్వేచ్ఛ తీసేసే అధికారం లేదని అధికరణం 21 చాలా అందమైన భాషలో చెబుతుంది. ఏ కవులూ, దివికి ఎగసి విరిసిన పారిజాతాలూ ఇంత అందమైన నియమాలు రచించలేరు. అయినా ఇందులో కొంత ప్రాణం ఉంది. వ్యవస్థాపిత అనే ప్రాణరక్షక పదం అది. ప్రిస్క్రయిబ్డ్ కాదు ఎస్టాబ్లిష్డ్ అనే పదం వాడారు. ఎస్టాబ్లిష్డ్ అంటే ప్రపంచ న్యాయశాస్త్రాలు, ప్రజాస్వామిక రాజ్యాంగాలు దశ శతాబ్దాలుగా న్యాయమని నిర్ధారించిన రీతిలో మాత్రమే ప్రాణాలను వ్యక్తి స్వేచ్ఛలను తీసేయవచ్చు అని దీని అర్థం. కాని సాయుధదళాల ప్రత్యేకాధికారాల చట్టం కొత్తరకంగా ప్రాణం తీసే నియమం రచించింది. దీని ప్రకారం కేవలం పబ్లిక్ ఆర్డర్‌కు భంగం అని అనుమానిస్తే చాలు తుపాకీ పేలవచ్చు. సామాన్యుడు రాలవచ్చు. జీవించే హక్కును నిర్జీవం చేసి రాష్ట్రాలను నిస్సారం చేసి, రాజ్యాంగాన్ని నిశ్చేష్టను చేసే ప్రాణాంతక చట్టం ఈ శాసనం. నాగాలాండ్‌లో 14మంది బలికావడం ఒక ఉదాహరణ. ఒక అంకె మాత్రమే.

## ఉడుత మాటలు



చిలకమ్మ పిల్లలతో చెట్టుపై చేరింది
ఆకలంటూ పిల్లలు అరవడం చూసింది
తిండి కొరకు ఎంతో దూరమేగింది
ధాన్యాన్ని తెచ్చి తినిపించ సాగింది

కాకి ఒకటి ఆ చెట్టుపై చేరింది
తన ధాన్యమే నీవు తెచ్చినావంది
చిలకమ్మ తాను తీయలేదని అంది
కాకి దానినెంతో తిట్ట సాగింది

అది చూసిన ఉడుత కాకితో అంది
మతిమరపు కాకీ! నీ ధాన్యముంది
అదిగో! ఆ చెట్టుపై అలాగే ఉంది
నీ చెట్టు మరచి ఇటకు వచ్చినావంది

కాకి మన్నించమని చిలుకతో పలికింది
మతిమరుపు కాకి మరలిపోయింది
చిలుక సంతోషంతో మురిసిపోయింది
ఉడుతకెంతో కృతజ్ఞతలు తెలిపింది

కాకి మతిమరపు చిలుకకు చేటయింది
ఉడుత మాటల వల్ల నిజం తెలిసింది
తన పిల్లల తోడి మతిమరుపు వద్దంది
ఇతరులపై నిందలు వేయవద్దంది

## డ్వాక్రా పల్స్ సర్వే గడువును పెంచండి: రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి



కడప, ప్రజా పాలన,ప్రతినిధి . కొన్ని వేల డ్వాక్రా గ్రూప్ లు ఉంటే, ఒకటి రెండు రోజుల్లోనే పల్స్ సర్వే ఏవిధంగా పూర్తి చేయగలరని, రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తస్లీమ్ ఆర్పీపీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళల అందరికీ రుణమాఫీ పేరుతో కార్యాలయానికి పిలిపించుకుని పల్స్ సర్వే నిర్వహిస్తున్నారని వివరించారు. అయితే గడువు తక్కువ కావడం వల్ల వందల మంది క్యూలో నిల్చుని ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది. దీనికితోడు సర్వర్ సాంకేతిక లోపాలవల్ల, కొద్ది మందికి మాత్రమే పల్స్ సర్వే ను నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. మిగిలిన వారందరికీ మరొక దశలో చేస్తామని అధికారులు చెప్పడం మహిళు ఆందోళన చెందుతున్నారని ఆమె తెలిపారు. కనుక అధికారులు దీనిని గమనించి మరికొంతకాలం గడువును పెంచాలని ఆమె అభిప్రాయపడ్డారు.సంబంధిత అధికారులు గడువును పెంచి అందరికీ పల్స్ సర్వే చేయించాలా తగు చర్యలు తీసుకోవాలని, రాయలసీమ మహిళా సంఘం డిమాండ్ చేస్తున్నదని అన్నారు .

## గిరిజనులకు చేసిన అభివృద్ధి పైన శ్వేతపత్రం విడుదల చేయాలి

**ఏ.పీ గిరిజన సంఘాల ఐక్యవేదిక డిమాండ్**
**బి.శ్రీను నాయక్, కుంభ నాగేశ్వరరావు**



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేయడమే కాకుండా, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గిరిజన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎస్ బుల్లిబాబు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఏపీ బీసీ సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో ఏ.పీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు అన్నారు.శనివారం సంఘం ప్రాంతీయ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రం, ఆయా జిల్లాల్లో గిరిజన ప్రజలు అత్యంతంగా వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం కార్పొరేషన్ రుణాలు చెల్లించడంలో విఫలమయ్యారని ప్రభుత్వంపై దుయ్యబట్టారు.ఎస్టీ కార్పొరేషన్ ఉండికూడా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని, గత ప్రభుత్వంలో రూ.2 లక్షల రుణాలు సబ్సిడీతో కూడిన రుణాలు అందించారని, ప్రస్తుతం ఇప్పటివరకు గిరిజన ప్రజలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించలేదని అన్నారు. గత రెండు రోజులు నుంచి గిరిజనుల సమస్యలపై రాష్ట్రం, జిల్లాలో పర్యటిస్తున్న మని కార్పొరేషన్ చైర్మన్ చెబుతా వున్నారు. ఎలాంటి సమస్యలు గుర్తించారో, సీఎం దృష్టికి ఏ సమస్యలు తీసుకెళ్తున్నారో, కార్పొరేషన్ చైర్మన్ శ్వేతపత్రం విడుదల చేయాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక తరపున డిమాండ్ చేశారు. రాష్ట్రం, జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేశామని గొప్పలు చెబుతున్నారే కానీ వసతి గృహాల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులు పై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి చూడలేదని, మౌలిక సదుపాయాలు, కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వడం నాయకులు పేర్కొన్నారు. వసతి గృహాల్లో చదివి విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన ఆరోగ్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేకమైన యూనివర్సిటీ, ఆసుపత్రి నిర్మాణాలు చేపడతామని చెప్పి ఇంత వరకు దాని ఊసే ఎత్తటం మర్చిపోయారని అన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయకపోతే రాష్ట్ర గిరిజన జేఏసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడుని అభినందించిన మాధవ నాయుడు



నరసాపురం, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ టీఎన్ఎస్ఎఫ్ నర్సాపురం పార్లమెంటరీ అధ్యక్షుడుగా తిరుమాని సుబ్రమణ్యం (సుబ్బు) ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శనివారం నరసాపురం మాజీ శాసనసభ్యుడు బందారు మాధవనాయుడును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవనాయుడు సుబ్రమణ్యంకు పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాధవనాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చెయ్యాలని సుబ్రహ్మణ్యంకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు చిటికెల రామ్మోహనరావు, రెడి%శీ% శ్రీను, అడిదెల డానియల్, కొండేటి శ్రీను, మోసుగంటి శేఖర్, నడిపూడి శ్రీను(బుల్లెట్ శ్రీను), పాలూరి ప్రసాద్, సాలపు కొండ, పులపర్తి సతీష్, పులపర్తి శ్రీధర్, తోట జగదీష్, సందకర్ణ సూరిబాబు, గంధం వినయ్, బట్ట స్వామి, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జోన్ పైహర్షం వ్యక్తం తెలిపిన బిజెపి నాయకులు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నందు జరిగిన పత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ పార్లమెంటు రాజ్యసభ లో జీరో అవర్లో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు చిలకలూరిపేట, నరసరావుపేట అనుసంధానం చేస్తూ రైల్వే లైను హైదరాబాద్ కు మరియు మద్రాస్ కు దశాబ్దాల అక్కడి ప్రజల కు కలగానే మిగిలిపోయిందని సత్వరమే రైల్వే లైన్ కు సంబంధించి ప్రాజెక్టు మంజూరు చేయవలసినదిగా రైల్వే శాఖ మంత్రి పియూష్ గోయల్ కి విన్నవించడం జరిగిందని వారు పేర్కొన్నారు. జీవీఎల్ నరసరావుపేట నియోజకవర్గ స్థానికులుగా మరియు నర్సాపేట పార్లమెంట్ పరిధిలో లో ఈ అభివృద్ధి పనులను కేంద్రానికి నివేదించడం ద్వారా ఇక్కడ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కుప్పం కళ్యాణ దుర్గారావు, యడ్లపాడు మండల ప్రధాన కార్యదర్శి శ్రీ సాయి, కార్యాలయ కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామినేనిపద్మావతి నాలుగో వర్ధంతి



జగ్గయ్యపేటడిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినే ని ఉదయభాను, ప్రముఖ పారిశ్రామిక వేత్త సామినేని రవిచంద్ మాతృమూర్తి అయిన స్వర్గీయ . సామినేని పద్మావతి అమ్మగారి 4వ వర్ధంతి సందర్భం గా శనివా రం జగ్గయ్యపేట పట్టణంలోని వారి స్వగృహంలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో పద్మా వతి అమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసిని వాళులర్పిం చిన రా ష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శా సనసభ్యు లు సా మినేని ఉదయభానువారి సతీమణి విమలా భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను.

## జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దీక్ష కు జనసైనికులు తరలిరావాలి: తోట రాజా రమేష్



చిలకలూరిపేట :(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణములోని జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకునేందుకు కార్మికులు సాగిస్తున్న పోరాటానికి మద్దతుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 12వ తేదీన మంగళగిరి పార్టీ కార్యాలయం నందు నిరాహార దీక్ష చేయడం జరుగుతుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని తొలుత కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలను కలిసి లేఖ ఇచ్చారని తెలిపారు. గత నెల అక్టోబర్ 31న చలో వైజాగ్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలను,అన్ని పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారని అన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు కాబట్టి కార్మికులకు అండగా నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట నుంచి వేలాదిగా ప్రజలు పాల్గొని పవన్ కళ్యాణ్ కి సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అచ్చు కోలా బ్రహ్మ స్వాములు, మల్ల కోటి, అమరేశ్వరి, ఖాదర్ భాషా, పసుపులేటి సాయి, సాయి బుజ్జి, యోబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నరసాపురం, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం పట్టణంలోని లలితమ్మ ఘాట్ బాపు విగ్రహం వద్ద నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులుగా పుట్టటం వారి తప్పుకాదని కృషి, పట్టుదలతో వారు అన్నిరంగాలలో ముందుకు సాగాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిందని వారికి 3000 రూపాయల పెన్షన్ అందిస్తున్నామని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కామన బుజ్జి, దొంగ మురళీకృష్ణ, పాలకోటి తాతారావు, బమ్మిడి అప్పారావు, భాషా తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు



మైలవరం డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి:జి కొం దూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం యంపిపి వేములకోండ తిరుప తమ్మ అధ్యక్షతన జరిగిందిఈ సమావేశంలో మఖ్య అతిథిగా శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు పా ల్గొని యంపిటీసి సభ్యులు సర్పంచ్ లు అధికారులకు ఆభినందనలు తెలిపారుఅనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూఅధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ స మావేశాలకు విధిగా సమయ పాలన పాటించాలని సూచించారు. సమావేశం లో ప్రజాప్రతినిధులు ప్రజల కు అవసరమైన విషయాలు గురించి చర్చించాలని అ ధికారులు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ చూ పాలని కోరారుఅనంతరం శాఖల వారిగా అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ప్రజాప్రతినిధులు అడిగి న ప్రశ్నలకు అధికారుల ద్వార వివరణ కోరి వాటి పరి ష్కారం కోసం తగు చర్యలు తీసుకున్నారు. పరిష్కా రం కాని సమస్యలను గుర్తించి వాటిని ఆయా శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారుప్రధానమైన విద్యుత్, శా నిటేషన్, రక్షిత మంచినీరు, ప్రజారోగ్యం తో పాటు అత్యవసర సేవలు పట్ల యుద్ధప్రాతిపదికన స్పందిం చాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కా ర్యదర్శులు స్థానిక నాయకులు సమన్వయంతో కలి సి గ్రామాభివృద్ధి కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మందాజక్రధరరావు యం పిడిఓ అనురాధా గారు, తహసీల్దార్ ఇంతాయాజ్ వి విధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సి బ్బంది పాల్గొన్నారు.

## ఓమి క్రాన్ పై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపర చర్యలు తప్పవు : ఆర్డిఓ



కావలి, డిసెంబర్ 11, ప్రజాపాలన ప్రతినిధి :ఓమి క్రాన్ అంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డిఓ శీనా నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విదేశాల నుంచి ఎవరు వచ్చినా పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. విదేశాల నుంచి 23 మంది కావలి ప్రాంతానికి వచ్చారని తెలిపారు. అందులో భాగంగా డాక్టర్ కు సంబంధించి చెన్నై నుంచి కావలికి వస్తూ నెల్లూరులో శాంపిల్స్ ఇచ్చారని తెలిపారు. వారి బంధువులు హైదరాబాద్ వెళ్ళిపోయాడు అని చెప్పారు. జనజీవనం ప్రశాంతంగా ఉందని ఇప్పుడిప్పుడే వ్యాపార వర్గాలు ఇతర ఉద్యోగులు వారి వారి పనుల్లో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అధికారులకు సూచనలు సలహాల మేరకు మాత్రమే విషయాలు తెలియ చేయాలని చెప్పారు.

## జగనన్న గృహ హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కమిషనర్ శివారెడ్డి



కావలి, డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి :జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం ఓ.టి.ఎస్ లో భాగంగా స్థానిక 2 వార్డ్ సచివాలయంలో లబ్దిదారులకు గృహ హక్కు పత్రాలను శనివారం మునిసిపల్ కమి షనర్ శివారెడ్డి అందజేశారు.వైస్సార్సీపీ ఇంచార్జుఎండి. మునీర్, షేక్. జానీ, ఎస్. శ్రీను, షేక్. పండు, షేక్ వలి, సచివాలయ సిబ్బంది, ఆర్.పిలు , వాలంటీర్లు పాల్గొని సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ఘనంగా బాబ్జీ జన్మదిన వేడుకలు



గుడివాడ : ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం స్థానిక ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆవరణలో అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) 50వ జన్మదిన వేడుకలను మాజీ బ్యాంక్ డైరెక్టర్ మహ్మద్ ఖాసీం(అబూ), అభిమానులు నిర్వహించారు. బాబ్జీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని పిన్నమనేని అభిమానులు బాబ్జీకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పూలమాలతో ముంచెత్తారు. అభిమానులే కాకుండా పార్టీలకతీతంగా నాయకులు, పలు సేవా సంస్థలకు చెందిన ప్రతినిధులు, సిబ్బంది పిన్నమనేనికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానుల సమక్షంలో పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు.

## నిమ్మగడ్డ అధ్వర్యంలో టిడిపి బలోపేతం: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : మచిలీపట్నం పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి ప్రమాణ స్వీకరంలో యూవతను బలోపేతం చేసి పార్టీని అధికారంలోకి తీసుకు వస్తామని చెప్పడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ నియోజవర్గం నుండి టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడిగా నిమ్మగడ్డ సత్యసాయి, జనరల్ సెక్రటరీ నలుకుర్తి సుప్రవర్తల ప్రమాణస్వీకారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో జరిగిన విషయం విధితమేనన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్, మాజీ ఎమ్మెల్సీలు టీడీ జనార్దన్, అశోక్‌బాబు, సభ్యులు మనోజ్, శరత్, వీరాంజనేయులు, రాజేష్, మాణికుమార్, సాయికిరణ్‌లకు అభినందనలు రావి తెలిపారు.

## హెబ్రోను నూతన ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు డిసెంబర్ 11ప్రజ్ఞాపాల ప్రతినిధి:వీరు లపాడు మండలంలోని జమ్మవరం గ్రామంలో నూత నంగా ఏర్పాటు చేసిన హెబ్రోను ప్రార్థనా మందిరాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు శనివారం దైవ సేవకులతో కలిసి ప్రారం భించారు ,అనంతరం ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు మాట్లాడుతూ తోటివారికి సహాయపడా లనే ప్రభు యేసు బోధనలను అనుసరించి పేదవారికి తమవంతుగా ప్రతి ఒక్కరు సహాయం అందించాలని తెలిపారు ,ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్ ,మండల పార్టీ క న్వీనర్ ఆవుల రమేష్ బాబు ,పసుపులేటి సాయిబా బు ,జమ్మవరం గ్రామ పార్టీ నాయకులు తిరుమల రా వు, దాసు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొ న్నారు.

## బిజెపి శిక్షణ తరగతులు ముగింపు సభకు విచ్చేసిన సంఘటన వర్యులు మంత్రి శ్రీనివాస్..




ఎర్రుపాలెం డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో రెడ్డి కళ్యాణ మండపం నందు బిజెపి ఖమ్మం జిల్లా ప్ర శిక్షణ తరగతుల మూడవరోజు లో భాగంగా ప్రారంభ సమావేశమునకు ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన వర్యులు మంత్రి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో దేశ రాజకీయాలు మార్పులు గురించి మాజీ శాసనసభ్యులు ధర్మారావు మరియు విదేశీ విధానాలపై మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్ బోధించడం జరిగింది. ఈ సమావేశంలో తమిళనాడు రాష్ట్ర ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జ్ మరియు ప్ర శిక్షణా తరగతుల కన్వీనర్ దేవకి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ, జిల్లా ఇన్చార్జి కడ కంచి రమేష్, మాదాపురం సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మందాసరస్వతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, ప్రశిక్షణ తరగతుల మీడియా ఇంచార్జ్ కుంచం కృష్ణారావు వివిధ మోర్చా ల జిల్లా అధ్యక్షులు, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు కార్యకర్తలు శిబిరంలో పాల్గొన్నారు.

## మహిళ మెడలోంచి పుస్తెల తాడు దొంగిలించిన దొంగలు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మహిళ మెడలోనుంచి 4 తులాల బంగారు పుస్తెలతాడు గొలుసు గుర్తుతెలియని దుండగులు లాక్కెళ్లిన ఘటన మండలంలోని అక్కంపల్లిలో శనివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అక్కంపల్లికి చెందిన దేశిరెడ్డి కల్యాణి తెల్లవారు జామున ఇంటి ముందు వాకిలి శుభ్రం చేస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అక్కడకు వచ్చి సదరు మహిళను ఈ ప్రాంతంలో బోరువేస్తున్నారు ఎక్కడ అని అడిగి దగ్గరకు వచ్చి ఈ దారి ఎటువెళుతుందని ఆమె దృష్టి మరల్చి ఆమె మెడలోంచి బంగారు పుస్తెల తాడు లాక్కొని మోటారు సైకిల్ పై పరారుఅయ్యారు. సమాచారం తెలుసుకున్న చౌటుప్పల్ ఏసిపి ఉదయ్ రెడ్డి,రామన్నపేట సిఐ మోతీరాం,స్థానిక ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై రాఘవేందర్ తెలిపారు.

## రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి





యాదాద్రి డిసెంబర్ 11 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల కేంద్రం నుండి రెడ్లరేపాక మీదుగా కంచనపల్లి వరకు వేసిన బిటి రోడ్డు రెండు నెలల కాలంలోనే పూర్తిగా ధ్వంసం అయిందని,నాణ్యత పాటించకపోవడం వల్లనే రోడ్డు ధ్వంసం అయిందని,అధికారులు కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.అదేవిధంగా మండల కేంద్రం నుండి ఆర్రూర్ వరకు గల రోడ్డు అధిక లోడుతో వస్తున్న ఇసుక లారీల వలన పూర్తిగా ధ్వంసం అయిందని రోడ్డుపైన పెద్దపెద్ద గోతులు ఏర్పడి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు.రోడ్డు పై విద్యార్థులు,ప్రయాణికులు ప్రయాణించాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆయన ప్రకటనలో కోరారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



జగిత్యాల, డిసెంబర్ 11(ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణానికి చెందిన పాంపట్టి రవేష్ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సమాచారం తెలుసుకున్న దాతలు 34 వేల 5 వందల ఆర్థిక చేయుతను శనివారం అందించి దాతృత్వాని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా అవోపా అధ్యక్షులు రాజేశుని శ్రీనివాస్ తనవంతుగా 23 వేల రూపాయలు, నిత్య జనగణమన మిత్ర బృందం 6 వేలు, మెటపెల్లి పట్టణానికి చెందిన దేవరశెట్టి రవీందర్ 5 వేల కలిపి 34 వేల 5 వందల చెక్కును బాధితుడు రమేష్ దంపతులకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి దాతల ఆర్థిక సహాయం చేసిన వైనంపై పలువురు అభినందించారు.

## జంగయ్య కుటుంబానికి సంతాపం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 11ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మంచాల మండల అధ్యక్షుడు కామ్రేడ్ నోముల జంగయ్య అంతిమ యాత్రలో పాల్గొని ఆయన భైతికాయం పై పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జంగయ్య మృతి జి పి కార్మిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్, ఇబ్రహీంపట్నం, మంచాల సిఐటియు మండల కార్యదర్శులు పోచమోనీ కృష్ణ, బుగ్గ రాములు, జి.పి తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి పాండు యూనియన్ మంచాల మండలం కోశాధికారి డి భాస్కర్ , మండల కమిటీ సభ్యులు జంగయ్య ,రజిత, బి శంకరయ్య, సురేష్ , దాసు జి పి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21 జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



తణుకు,ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 21 న తణుకు నుంచి ప్రారంభించడం జరుగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరకువాడ శ్రీరంగనాథరాజు పేర్కొన్నారు.శనివారం తణుకు ఇంద్రయ్య కాలేజి లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, శాసన సభ్యులు కారుమూరి నాగేశ్వరరావు తదితరులతో కలిసి హెలిప్యాడ్, సభావేదిక లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీరంగనాథ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో 52 లక్షల మంది కుటుంబాలకు మేలు చేసే జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ముఖ్యమంత్రి పాల్గొనుచున్న తొలి భారీ సమావేశం కాగా, ఆరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం కావడం విశేష మన్నారు. ఆరోజు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేసేలా, స్థానిక శాసనసభ్యులు కారుమూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తణుకు నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టాలని, గృహ నిర్మాణ శాఖ మంత్రి గా కోరిన వెంటనే ముఖ్యమంత్రి అంగీకారాన్ని తెలపడం జిల్లా మంత్రి గా ఎంతో ఆనందం కలిగిందన్నారు. కేవలం పది రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసి లబ్దిదారుడు కు అందచేస్తామన్నారు. తద్వారా రిజిస్ట్రేషన్ నెంబర్ చెవితే రిజిస్ట్రేషన్ శాఖ ప్రవేటు ఆస్తులకు ఏ విధమైన విధివిధానాలు ఉంటాయో, అవి వీటికి కూడా కల్పిస్తున్నామన్నారు. సంబంధించిన స్థలాలు, ఇంటిపై ఈ సి సర్టిఫికెట్ బ్యాంకు నుంచి రుణాలు, వేరొకరి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉంటుందన్నారు. కరోనా నిబంధనలు పాటిస్తూ ఇంద్రయ్య కాలేజిలో సభను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వస్తే పూర్తిగా మాఫీ చేస్తానని ప్రతిపక్ష నాయకుడు చెబుతున్నారు, అయితే 2014 నుంచి 2019 కాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేసారని ప్రశ్నించారు. అప్పుడు వడ్డీ మాఫీ కోసం విజ్ఞప్తి చేసినా ఒప్పుకోలేదని, సుమారు 43 667 మంది లబ్ధిదారులు అసలు, వడ్డీ కట్టి డి ఫారం పట్టా తీసుకుని వెళ్లారని పేర్కొన్నారు. అటువంటి వారికి ఆ భూములు, ఇళ్ళు పై ఎటువంటి హక్కులేకుండా ఉన్నారని చెప్పారు. కొందరు వాటిని బదలాయింపు చేసే అవకాశం లేకపోయినా వేరొకరికి అమ్ముకోవడం జరిగిందని, అటువంటి వారి విషయంలో కూడా ముఖ్యమంత్రి అర్హులైన వారికి వారి పేరునే , వారి వారసుల పేరుపై రిజిస్ట్రేషన్ చేసి అందచేసేందుకు ముందుకు వొచ్చారన్నారు. జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని సద్వినియోగం చేసుకుని, ఓటీఎస్ ప్రయోజనం పొందాలని కోరారు. ఈ పర్యటన లో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా , జిల్లా ఎస్ పి రాహుల్ దేవ్ శర్మ స్థానిక శాసనసభ్యులు, కారుమూరి నాగేశ్వరరావు , అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు

## మంత్రి బాలినేని జన్మదిన వేడుకల్లో, ప్రకాశం జిల్లా కాపునాడు కన్వీనర్ ఆమంచి.స్వాములు





చీరాల(ఒంగోలు) : మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో, కాపు నేతలు ప్రకాశం జిల్లా కాపునాడు కన్వీనర్ ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు) నేతృత్వంలో, ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు కాపు నేతలు, కాపు సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు. మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాపుల సంక్షేమానికి,జిల్లా వ్యాప్తంగా ఉన్న,కాపు సామాజిక వర్గాన్ని బలోపేతంచేసేందుకు, వారందరినీ ఏకత్రాటి పై నిలిపేందుకు,కాపునాడు కన్వీనర్‌గా ఆమంచి స్వాములు చేస్తున్న కృషిని, మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.కాపుల సంక్షేమానికి ఆమంచి స్వాములు చేస్తున్న కృషి ప్రశంసనీయం అని, తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని, ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, పుష్పగుచ్ఛాన్ని జ్ఞాపికలను కాపు నేతలు మంత్రి బాలినేని కి అందజేశారు.అత్యంత వైభవంగా, కన్నుల పండువుగా, మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.మంత్రి బాలినేనికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు, హైదరాబాద్ తరలివెళ్లిన నేతలలో, ప్రకాశం జిల్లా కాపునాడు కన్వీనర్ ఆమంచి స్వాములు తోపాటు, ప్రముఖ నాయకులు కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, షాజహాన్, షౌకత్ అలీ, తాతా బద్రీనాథ్, మార్టూరు వైస్ ఎంపీపీ అశోక్ కుమార్, దగ్గుబాటి శ్రీనివాసరావు, సర్పంచ్ దేవేళ్ళ సుబ్బయ్య, చీరాల డిజిటల్ ప్రింటర్ చిన్నీ, పలుసంఘాల నేతలు, పలువురువైసిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దుస్తుల పంపిణీ చేస్తున్న ప్రతినిధులు




చీరాల(ఒంగోలు) : కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేనివని కొత్తపేట మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వర్లు అన్నారు.పాల్ వాడరేవు పాల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో, ట్రస్ట్ డైరెక్టర్ కె.నాగశిరోమణి, ట్రస్ట్ సభ్యుల పర్యవేక్షణలో,వాడరేవు క్రిస్టియన్ ప్రేయర్ హాల్‌లో, వాడరేవు పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు, కరోనా సమయంలో చేసిన సేవలకుగాను, పాల్ ట్రస్ట్ వారు వారిని గౌరవించి, సన్మానించి, దుస్తులు బహుకరించారు.వాడరేవు పంచాయితీ సెక్రటరీఅతిధిలుగా బడుగు రమేష్ బాబు,మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు కరోనా సమయంలో వారి ప్రాణాలను పణంగా పెట్టి, గ్రామాన్ని శుభ్రం చేసి కరోనా విజృంభణ అవ్వకుండా, వారి సేవలను కొనసాగించారన్నారు. వారికి కావలసిన సహాయసహకారాలు ప్రభుత్వం తరుపున అందించటానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.బిసి ఫెడరేషన్ మాజీ ప్రెసిడెంట్, కొత్తపేట పంచాయతీ మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వరు మాట్లాడుతూ,పారిశుద్ధ్య కార్మికులు కరోనా సమయంలో మలేరియా, డెంగీ వంటి వ్యాధులు రాకుండా, డ్రైనేజీలు, రోడ్లు శుభ్రం చేస్తున్నారని, గ్రామాలు, రాష్ట్రాలు, దేశాలు ఆరోగ్యంగా ఉన్నాయి అంటే, దానికి కారణం పారిశుద్ధ్య కార్మికులు, హెల్త్ వర్కర్ అని వారిని, గౌరవిస్తూ మాట్లాడారు.అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉన్న వారిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.బిసి మండల్ కాంపెయిన్ సెక్రటరీ పారా యేసు బాబు మాట్లాడుతూ,గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడకుండా, గ్రామం అభివృద్ధి దిశగా నడవటానికి కారణం ప్రతి రోజూ పారిశుద్ధ్య కార్మికులు వారి సేవలను అందించటమే అని, పాల్ ట్రస్ట్ వారి సేవలు అందరికీ చేరాలన్నారు. పాల్ ట్రస్ట్ ట్రస్టీ లు కె.వెన్నెల రాజా, కె.పాల్ సుగుణ, ఉజలిపేట పాస్టర్ .యెహోషువ,తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ కు నివాళులర్పించిన పొట్టేటి బ్రహ్మారెడ్డి..



తల్లాడ, డిసెంబర్ 11 (ప్రజాపాలన న్యూస్): తల్లాడకు చెందిన బొడ్డు కృష్ణ, తిరుపతిలక్ష్మీ కుమారుడు సురేష్ ఇటీవల మృతిచెందాడు. శనివారం అతని దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువజన నాయకులు పోట్టేటి బ్రహ్మారెడ్డి, తల్లాడ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు హాజరై సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రామ లక్ష్మణ్, వై. ఆర్. బి యూత్ తల్లాడ సభ్యులు ఉన్నారు.

## హనుమంతరావును సన్మానించిన వెంకట్ లాల్..



తల్లాడ, డిసెంబర్ 11 (ప్రజా పాలన న్యూస్): పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న దాసరి హనుమంతరావు దంపతులను రైతుసమన్వయ సమితి తల్లాడ మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్ సన్మానించారు. శనివారం తల్లాడలో హనుమంతరావుతో పాటు సహాయ బ్రాంచ్ పోస్టుమాస్టర్ పసుమర్తి మన్మధరావుకు పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సబ్ పోస్ట్మాస్టర్ దారా శైలజ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వెంకట్ లాల్ ముఖ్య అతిథిగా హాజరై వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెరాస బీసీ సెల్ నాయకులు సరికొండ కస్తూరి రాజు, తపాల సిబ్బంది చందు నాయక్, తిరుమలరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంగల నాగేశ్వరరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు





బోనకల్, డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామం లో వంగల నాగేశ్వరరావు మరణించడంతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కలకోట గ్రామం లో ఇటీవల మరణించిన తోటపల్లి జక్రయ్య దశదిన కర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, మండల మాజీ జెడ్పిటిసి భానోత్ కొండ, టిఆర్ఎస్ నాయకులు ఈటికాల శ్రీనివాస రావు, గద్దల వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ పల్లి సర్పంచ్ రవీంద్ర, జానకిపురం సర్పంచి చిలక వెంకటేశ్వర్లు,నరోత్తం రెడ్డి, యంగల కనకయ్య తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శానిటైజర్ మాస్కులు పంపిణీ



యాదాద్రి డిసెంబర్ 11 వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలో శనివారం గోగు రాజు ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు మీద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైసోల్ల మత్స్యగిరి పాల్గొని శానిటైజర్లు, మాస్కులు, నీరుపేదైన జార్జికి స్వెటర్ దుప్పటి అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యగిరి మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు మిత్రుడి పేరున చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శం నిలవడం అభినందనీయమని రాజు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మాకు ఎవరైనా దాతలు సహకరిస్తే ఇంకా ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మైసోల్ల చిన్న మత్స్యగిరి,మోటే శ్రీనివాస్,జక్రిపోతుల సురేష్,గందురాజు,గొల్లకిరణ్,ఎమ్మె వెంకటేష్,పైళ్ళ బాషా,మెడిగ సాయికృష్ణ,మారగోని ఉపేందర్,ఎమ్మె లింగస్వామి, వినోద్,ఈతాప నరేష్,దొంతరబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర కోర్టులో జరిగిన మెగా లోక్ అదాలత్ లో 624 కేసులు పరిష్కారం



మధిర డిసెంబర్ 11ప్రజా పాలన ప్రతినిధి మధిర లో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో భాగంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి %వాతీఅ% డి . ధీరజ్ కుమార్ అధ్యక్షతన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లలో వివిధ కేసులను పరిష్కరించారు. ఇందులోభాగంగా ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 425 కేసులు పరిష్కారం కాగా 4 సివిల్ కేసులు ,8 ఎక్సైజ్ కేసులు,412 క్రిమినల్ కేసులు పరిష్కరిస్తూ 2,55,200 జరిమానా విధించడం అయినది .అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 199 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 2,06,600 జరిమానా విధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ , క్షణికావేశంలో ఎవరైనా తప్పు చేసినప్పుడు ఆ తప్పును సరిదిద్దు కొని సుహృద్భావ వాతావరణంలో కేసులు పరిష్కరించాలని ప్రశాంతంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భైరవభట్ల శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, %చీ%. జనార్దన్ రావు, దిరిశాల జగన్ మోహన్ రావు,%బ%. వెంకట్రావు, బి .పుల్లారావు, %జీ%. రమేష్, గంధం శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు నాగభూషణం,

## బిజెపి శిక్షణా తరగతులకు హాజరైన బోనకల్ మండల బిజెపి నాయకులు



బోనకల్, డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం లోని జమలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి సమీపంలో రెడ్డి కళ్యాణ మండపంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ జిల్లా శిక్షణ తరగతులకు బోనకల్ మండల బిజెపి నాయకులు హాజరైనారు. గత మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణ తరగతులలో దేశ రాజకీయాల మార్పులు మరియు విదేశీ విధానాలపై ఈ శిక్షణా తరగతుల్లో బోధించడం జరిగింది. ఈ శిక్షణ తరగతుల శిబిరంలో బిజెపి యువ నాయకులు ఎన్నారై బీపి నాయక్, బోనకల్ మండల బిజెపి అధ్యక్షులు వీరపనేని అప్పారావు, జిల్లా నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, జ్వాలా నరసింహారావు, జంపాల రవి, తాళ్లూరి సురేష్, బీజేవైఎం మండల నాయకులు కాలాసాని పరుశురాం, పరశు రాముడు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## లక్ష విలువగల గీత అర్చన పుస్తకావిష్కరణ



యాదాద్రి డిసెంబర్ 11 ఈనెల 14వ తేదీన జరిగే హైద్రాబాద్ లోని యల్ బి నగర్ స్టేడియంలో గీతా జయంతి రోజున విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే సభను హిందు బంధువు లందరు లక్ష యువగలార్చనను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచార రథం వలిగొండ మండలంకు వచ్చిన సందర్భంగా ప్రచార రథం కు స్వాగతం తెలిపి లక్ష యువగళ గీతార్చన పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబిరాం,బచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్,నాగేల్లి సుధాకర్ గౌడ్,రేగురి అమరెందర్, గోదా శ్రీనివాస్,మక్రిపల్లి నరేష్,దయ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక మరమ్మత్తులు చేయిస్తున్న గ్రామ సర్పంచ్ వెర్రి వెంకటరావు....



ఎర్రుపాలెం డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గట్ల గౌరవరం పంచాయితీ కి వెళ్లే రోడ్డు గుంతలు మయంతో అధ్వానంగా ఉండి ప్రయాణించడానికి అవస్థ పడుతున్న ప్రజలను గమనించిన గ్రామ సర్పంచ్ వెర్రి వెంకట్ రావు తన సొంత నిధులతో ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న గుంతలను తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఈ విషయమై గ్రామ ప్రజలు సర్పంచ్ కి ధన్యవాదములు తెలియజేశారు.

## లోక్ అదాలత్‌లో 1303 కేసులు పరిష్కారం



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 11, ప్రజాపాలన.రాజీపడదగు కేసుల పరిస్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కటి వేదిక అని అదనపు రెండవ జిల్లా నాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్ డి. వెంకటేష్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయసే వాధికార సంస్థ మంచిర్యాల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ను మంచిర్యాల జిల్లా కోర్టులలో , అలాగే లక్షెట్టి పేట్ , బెల్లంపల్లి, చెన్నూర్ కోర్టులలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ జిల్లా నాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్ డి. వెంకటేష్ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని సమస్యలు రాజీ కుదిరించుకుని పరిష్కారం చేసుకోవడం ఉత్తమమైనదని అన్నారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా కోర్టు లలో 1303 కోసులు పరిష్కార అయినట్లు తెలిపారు. అదేవిధంగా బ్యాంకు లకు సంబంధించిన 11 కేసులు , రూ. 40, 33,700 /- లకు సంబంధించిన పరిస్కారం జరిగిందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో బార్ అసోసియేషన్ మండల సభ్యులు, లోక్ అదాలత్ సభ్యులు. న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవ యే మా లక్ష్యం సేవ యే మా మార్గం అంటూ పుట్టినరోజు వేడుకలు



మధిర డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి : మధిర సేవా సమితి మరియు భూమి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు “దుప్పట్లు” పంపిణీ కార్యక్రమం మధిర పట్టణం, రాజాజీ రోడ్డు నందు మదిర సేవా సమితి మరియు భూమి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో “శ్రీ పల్లపోతు ప్రసాద్ రావు”జన్మదినోత్సవం” సందర్భంగా “భూమి ఫౌండేషన్” వారి ఆర్థిక సహకారంతో అత్యంత నిరుపేదలకు “దుప్పట్లు” పంపిణీ చేసినారుఈ సందర్భంగా పెద్దలు జిల్లా ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు , ఈ సందర్భంగా ప్రసాదరావు చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలియజేశారు మరియు భూమి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మేము చేపడుతున్న సేవా కార్యక్రమాలు మధిర పట్టణంలో మదిర సేవా సమితి ద్వారా కలిసి మేము నిర్వహించుటకు మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావుగారి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పేదల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోమటిడి శ్రీనివాసరావు, మిరియాల కాశీ విశ్వేశ్వర రావు, చారుగుండ్ల లక్ష్మీనరసింహమూర్తి, యర్రా లక్ష్మణ్, షేక్ జహంగీర్ కోమటి సుధాకర్, భూమి పౌండేషన్ సభ్యులు చుంచు తరుణ్, వీరమాచినేని అశోక్, యండి నూరుద్దీన్, చిలువేరు కుమార్, మధిర మధిర మండల ఆర్యవైశ్య అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు గారు, శ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానం ధర్మకర్త పబ్బతి రమేష్, పట్టణ ఆర్యవైశ్య కార్యదర్శి వంగవీటి రాజశేఖర్, అరిష్ట నాగరిక సేవా కోశాధికారి పబ్బతి రమేష్, పెద్దలు దోసపాటి వెంకటనాగసోమేశ్వరరావు,దూపుగుంట్ల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు

## నవ్య ఫౌండేషన్ పదో వార్షికోత్సవ వేడుకలకు పట్టణ ప్రజలు హాజరవ్వండి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి :నవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా నవ్యపౌండెషన్ ఆధ్వర్యంలో పదవ వార్షికోత్సవం వేడుకలు ఇబ్రహీంపట్నం లోని వి.కె కన్వెన్షన్ నందు నేడు ఉదయం 9.00 గంటలకు ప్రారంభము అవుతాయని ఈ యొక్క కార్యక్రమన్నికి ముఖ్య అథిదిగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ,జిల్లా డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి , మాజి మార్కెట్ కమిటి చైర్మన్, రాష్ట నాయకులు క్యామ మల్లేష్ , ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మేథ ఇంగ్లిష్ ఇన్సిట్యూట్ అధినేత చిరంజీవి , రాష్ట యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి హాజరు అవుతున్నారని అందువల్ల ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని నవ్య ఫౌండేషన్ చైర్మన్ మడుపు శ్రీ రమ్య వేణుగోపాల్ రావు తెలిపారు.

## డా బి ఆర్, అంబేద్కర్ భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అవార్డును అందుకున్న దుర్గం గోపాల్



బెల్లంపల్లి: డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా సోమగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ నేతకాని మాహార్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మరియు నేతకాని మహార్ సమన్వయ రాష్ట్ర కమిటి సభ్యులు, దుర్గం గోపాల్ జాతీయ స్థాయిలో డా,%దీ.=%. అంబెద్కర్ నేషనల్ ఫెలోషిప్2021 కి ఎంపికై శనివారం నాడు అవార్డును అందుకున్నాడు.శనివారం నాడు న్యూఢిల్లీలోని దళిత రైటర్స్ కాన్ఫరెన్స్ హాల్లో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్ పి, సుమనాక్చర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న తర్వాత అవార్డు గ్రహీత దుర్గం గోపాల్ “ప్రజా పాలన” ప్రతినిధితో చరవాణిలో మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా నేతకాని మహార్ మరియు దళిత బహుజనుల ఆత్మగౌరవం కోసం నిరంతరం సమాజానికి సేవ చేయడం ఎంతో తృప్తినిస్తున్నదన్నారు. ఇలాంటి అరుదైన అవకాశం లభించడం ద్వారా మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన దళిత సాహిత్య అకాడమీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మనూకి ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు, ఈ అరుదైన గౌరవం దక్కడానికి కారకులైన కుల సంఘం పెద్దలందరికి బహుజన పెద్దలందరికి మనస్ఫూర్తిగా శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని అన్నారు.

## ఆళ్ళపాడు గ్రామంలో ముమ్మరంగా వ్యాక్సినేషన్ పక్రియ



బోనకల్, డిసెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని అళ్లపాడు గ్రామంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో 2వ డొసు కరోనా వ్యాక్సిన్ వేయటం జరిగింది. గ్రామంలో కరోనా వ్యాక్సిన్ 2వ డొసు వేయించు కోకుండా ఉన్న వారు ఎవరైనా ఉంటే తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. గ్రామంలో అందరు డిసెంబర్ చివరికల్లా కరోనా వ్యాక్సిన్ ప్రక్రియ పూర్తి చేయాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో విస్తృతంగా మైక్ ప్రచారం చేసి వారిని వ్యాక్సిన్ వేసుకోనే విధంగా ప్రచారం నిర్వహిస్తు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు కళావతి,రత్నకుమారి, గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెషేర్స్ ఫేర్వెల్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



కాగజ్ నగర్ డిసెంబర్11 ప్రజా పాలన ప్రతినిది: కాగజ్ నగర్ పట్టణంలోని వసుందర డిగ్రీ కాలేజ్ లో శనివారం ఫ్రెషర్స్ ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిర్పూర్ శాసనసభ్యులు కోనేరు కోనప్ప విచ్చేసి విద్యార్థులకు ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లో వసుందర డిగ్రీ కాలేజ్ చైర్మన్ కె. రాజమౌళి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

## రైతువేదికకు 20లక్షల స్థలాన్ని అందించిన మాజీ సర్పంచ్ దర్గమ్మ..



తల్లాడ, డిసెంబర్ 11 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో రైతువేదిక ప్రారంభానికి సిద్ధంగా ఉంది. రైతువేదికను గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య ఆధ్వర్యంలో పూర్తిచేశారు. రైతు వేదికకు స్థలాన్ని మువ్వా లోకేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మాజీ సర్పంచ్ మువ్వా దర్గమ్మ, కుమారుడు మువ్వా సత్యం రూ. 20 లక్షల విలువచేసే స్థలాన్ని దాతగా అందించారు. అదేవిధంగా గతంలో ఎస్సీ కాలనీలో ఎకరం భూమిని కాలనీ వాసులకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాన్ని పేదలకు అందించారు. వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకంగా స్టేజీతో పాటు మరుగుదొడ్లు కోసం సుమారు రూ. 6 లక్షల నగదును వెచ్చించి వాటి నిర్మాణ పనులు చేస్తున్నారు. గ్రామంలో కాలనీవాసులు కోరిక మేరకు చర్చిలో ఫ్యాన్ లను వితరణగా అందించారు. గ్రామంలో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కొందరు రైతులు, కూలీలు మాజీ సర్పంచ్ దర్గమ్మ, సత్యం దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన వారు పెద్దబీడు రోడ్డు వరకు గ్రావెల్ మట్టిని తోలించారు. దీంతో రైతులు, కూలీల సమస్యకు పరిష్కారం లభించింది. అంతేకాకుండా గతంలో పశువుల ఆసుపత్రికి స్థలాన్ని ఉచితంగా అందించారు. గ్రామాభివృద్ధిలో మువ్వా సత్యం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆయనతోపాటు నాయకులు పాసంగులపాటి లక్ష్మీనారాయణ పార్కుకు స్థలాన్ని దాతగా అందించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇటీవల 20 లక్షల పంచాయతీ నిధులతో సిసిరోడ్డుకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అంతేకాకుండా స్మశానవాటిక, డంపింగ్ యార్డ్ లను పూర్తి చేశారు. గ్రామ సర్పంచ్ పంచాయతీ నిధులతో పాటు దాతలు అందించిన నగదుతో మిట్టపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారు. రానున్న రోజుల్లో వాటిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. దాతల సహకారం గ్రామస్తుల తోడ్పటుతో గ్రామ పంచాయతీని అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతానని సర్పంచ్ కృష్ణయ్య తెలిపారు.

## చొప్పదండి శాసనసభ్యులుగా గెలుపొంది 3 సంవత్సరాలు అయినందున ఘనంగా సన్మానం



కొడిమ్యాల, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల తెరాస నాయకులు శనివారం రోజున చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ గారిని షాలువాలతో ఘణంగా సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు.అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ 3 సంవత్సరాల క్రితం తెరాస అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఆశీర్వదించి పంపిస్తే చొప్పదండి నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ మా ప్రాంతం వాడు మా ఇంట్లోని బిడ్డగా మా కుటుంబ సభ్యునిగా ప్రజలందరూ అనుకొని ప్రజల అందరి ఆశీస్సులతో 45 వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలిపించారు.ఏ నమ్మకంతోనే అయితే నన్ను గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా నిరంతరం మీ కుటుంబంలోని సభ్యునిగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు సేవ నేను చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, సర్పంచ్ లు గరిగంటి మల్లేశం,ఎగుర్ల తిరుపతి, ఎంపీటీసీ మల్లారెడ్డి,%=దీూ% మండల అధ్యక్షులు అంకం రాజేశం, కొండగట్టు దేవస్థాన డైరెక్టర్ వొల్లాల లింగ గౌడ్, %=దీూ% జిల్లా నాయకులు బండపల్లి అంజన్ కుమార్, నాయకులు పెద్ది రవి,బొడ్డు రమేష్, మల్యాల నరేష్, అబ్రహం, గడ్డమీది రమేష్ గౌడ్, కాసాని లచ్చయ్య,అజయ్ రెడ్డి,కత్తి నరేష్ గౌడ్,రాజ్ పాల్,అంజయ్య, యూసుప్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నలువైపులా ఐటి పరిశ్రమలు శరవేగంగా అభివృద్ధి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మేడిపల్లి, డిసెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :హైదరాబాద్ నగరం నలువైపులా ఐటి పరిశ్రమలు శరవేగంగా అభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీశాఖ మంత్రివర్యులు కేటీఆర్ చొరవ తీసుకుంటున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఉప్పల్లోని డిఎస్ఎల్ మాల్ వద్ద అబాకస్ ఐటి పార్క్‌లో సాలిగ్రామ్ %ఉ% టెక్ స్మార్ట్ ఐటి కంపెనీ నూతన కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఐటీ రంగాన్ని హైదరాబాద్లో అన్ని వైపులా విస్తరించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం లుక్ ఈస్ట్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. అందులో భాగంగా ఉప్పల్ కారిడార్లో అనేక ఐటీ పరిశ్రమలు నెలకొల్పుతుండటంపై ఎమ్మెల్సీ కవిత హర్షం వ్యక్తం చేశారు. ఐటీ పరిశ్రమలు నెలకొల్పే దిశగా మంత్రి కేటీఆర్ యువతను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. హైదరాబాద్ నగరం ఐటీ రంగంలో దేశంలో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. కంపెనీ స్థాపించి అనేక మంది యువతకు ఉపాధి కల్పిస్తున్న సాలిగ్రామ్ %ఉ% టెక్ స్మార్ట్ ఐటి కంపెనీ యాజమాన్యాన్ని ఎమ్మెల్సీ కవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పి పవన్ రావు మరియు వారి కుటుంబ సభ్యులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దన్న డైరెక్టర్ కి రజనీ గోల్డ్ చైన్ గిఫ్ట్!



ఇటీవలే సూపర్ స్టార్ రజనీకాంత్ అన్నాథే చిత్రంతో కోలీవుడ్ లో మరో బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద రూ. 240 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. యాక్షన్ ..సిస్టర్ సెంటిమెంట్ నేపథ్యంలో తెరకెక్కిన రొటీన్ ఫార్ములా సినిమా అయినా సూపర్ స్టార్ బ్రాండ్ ఇమేజ్ తో మార్కెట్ లో దూసుకుపోయింది. కొవిడ్ పరిస్థితులు సినిమాకు కలిసొచ్చాయి. అప్పటికే థియేటర్లో బొమ్మ చూసి అభిమానులకు కొన్ని నెలలు గడిచిపోయింది. సినిమా రిలీజ్ లు లేవు. సరిగ్గా ఇద్దే సమయంలో సూపర్ స్టార్ సినిమా థియేటర్లో రిలీజ్ అవ్వడంతో అభిమానులంతా క్యూ కట్టారు. తెలుగులో పెద్దన్నగా రిలీజ్ అయినా ఇక్కడ సక్సెస్ అవ్వలేదు. రొటీన్ సినిమాగా తేల్చేసారు. కానీ కోలీవుడ్ లో అభిమానులు మరోసారి సూపర్ స్టార్ పై విపరీత అభిమానం చూపించారు. ఆ కారణంగానే తమిళ్ లో అంత పెద్ద విజయం సాధించింది. ఓవర్సీస్ లోనూ మంచి వసూళ్లనే సాధించింది. కొన్ని రోజుల క్రితమే నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయింది. అక్కడా సినిమా ట్రెండింగ్ లో నిలిచింది. దీంతో రజనీ ఆనందం రెట్టింపు అయింది. ఆ సంతోషాన్ని చిత్ర దృకుడు శివతో పంచుకోవాలనుకున్నారు. మరోమారు ఆలోచించకుండా వెంటనే శివ ఇంటికి రజనీ నేరుగా వెళ్లిపోయారు. చెన్నై అన్నానగర్ లోని శివ ఇంటికి కుటుంబ సభ్యులతో రజనీ దాదాపు 3 గంటలు సమయం గడిపారు. అనంతరం శివకి ఓ గోల్డ్ చైన్ కూడా బహుకరించారు. రజనీ నేరుగా ఇంటికి రావడమే కాకుండా బహుమతి అందుకుని శివ కుటుంబం ఎంతో సంతోషించింది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్ పై కళానిధి మారన్ నిర్మించిన సంగతి తెలిసిందే. మరి రజనీకి కొవిడ్ టైమ్ లో శివ మంచి సక్సెస్ ఇచ్చాడు కాబట్టి మరో ఛాన్స్ కి ఆస్కారం కనిపిస్తుంది. అన్నాథే వంద కోట్ల క్లబ్ చిత్రంగా తమిళ ఆడియెన్ కి బాగానే రీచ్ అయినా తెలుగులో మాత్రం ఆశించినంత విజయం సాధించని సంగతి తెలిసిందే.

## ప్రభాస్ సంఘటన వల్ల చాలా కుంగిపోయాను



నిత్యామీనన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నందినిరెడ్డి రూపొందించిన అలా మొదలైంది చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన నిత్యామీనన్ తొలి చిత్రంతోనే నటిగా తానేంటో నిరూపించుకుని తెలుగు ప్రేక్షకుల హీదయాల్లో మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది. తనకు నచ్చిన కథల్నే ఎంచుకుంటూ హీరోయిన్ గా గాయనిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని క్రేజ్ని సొంతం చేసుకున్నారామె. కొంత విరామం తరువాత మళ్లీ తెలుగులో వరుస చిత్రాల్లో నిటిస్తూ బిజీగా మారిపోయింది. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న భీమ్లా నాయక్ లో ఆయనకు జోడీగా నటించిన నిత్యామీనన్ తాజాగా నిర్మాతగానూ మారి తొలి సక్సెస్ని సొంతం చేసుకుంది. ఆమె నటించిన తాజా చిత్రం స్కైలాబ్. సత్యదేవ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించడమే కాకుండా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా కూడా వ్యవహరించింది. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా మీడియాతో ముచ్చటించిన నిత్యామీనన్ .. హీరో ప్రభాస్ ఇష్యూపై షాకింగ్ కామెంట్స్ చేయడం వైరల్ గా మారింది. ఈ సందర్భంగా తన కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన చేదు అనుభవాల గురించి చెప్పుకొచ్చింది. ఇదే సందర్భంగా ప్రభాస్ ఇష్యూపై స్పందించడం గమనార్హం. నాకు ఇండస్ట్రీలో పెద్ద దెబ్బ తగిలింది ప్రభాస్ విషయంలోనే. ఆ ఇష్యూ ఇప్పటికీ నన్ను బాధపెడుతూనే వుంది. నా గురించి ఓ జర్నలిస్ట్ అలా రాయడంతో చాలా హర్ట్ అయ్యాను. మానసికంగా చాలా కుంగిపోయాను. అలా మొదలైంది తెలుగులో నా తొలి చిత్రం. ఆ సమయంలో నాకు తెలుగు సరిగా రాదు. తెలుగులో అప్పటి వరకు నేను ఏ సినిమా చూడలేదు. అలాంటి సమయంలో నన్ను ప్రభాస్ గురించి అడిగితే అతనెవరో తెలియదని చెప్పాను. ఆ విషయాన్ని చాలా పెద్దిగా చిత్రీకరించారు. నేను ఏదో పెద్ద తప్పు చేసినట్టుగా వార్తని సృష్టించారు. అప్పుడే నాకు అర్థమైంది ఎప్పుడు ఎక్కడ ఎలా వుండాలో తెలుసుకున్నాను. మాటల గారడీ చేస్తేనే నచ్చుతుందని భావించాను అని ఆనాటి ప్రభాస్ ఇష్యూని తాజాగా నిత్యామీనన్ బయటపెట్టడం హాట్ టాపిక్ గా మారింది.

## కొత్త బిజినెస్ స్టార్ట్ చేసిన నయన్!



నయనతారకి కాస్త అటు ఇటుగా తమ రేస్ ను మొదలుపెట్టిన చాలామంది కథానాయికలు ఆ రేస్ లో నుంచి కనిపించకుండా పోతున్నారు. నయనతార మాత్రం నాన్ స్టాప్ గా దూసుపోతోంది. సినిమాకి సినిమాకి ఆమె పారితోషికం పెరిగిపోతోంది. ఇతర భాషల్లోను ఆమె మార్కెట్ పెరుగుతూపోతోంది. సీనియర్ స్టార్ హీరోల సరసన కాస్త నిండుగా నిబ్బరంగా బరువైన పాత్రలను పోషించాలంటే ముందుగా నయనతార పేరే పరిశీలనలోకి వస్తోంది. నయనతార ఎంత అడిగినా ఫరవాలేదు .. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇస్తే చాలనుకునే దర్శక నిర్మాతలు చాలామందినే ఉన్నారు. ఇక నాయిక ప్రధానమైన పాత్రలను చేయడంలో నయనతారకి తిరుగులేదు. ఆమెతో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తే మార్కెట్ అవుతుందా లేదా అనే సందేహం ఎవరికీ లేదు. ఆమె ప్రధానమైన పాత్రలను చేసిన సినిమాలు స్టార్ హీరోల సినిమాలతో సమానంగా వసూళ్లను రాబడుతూ ఉంటాయి. తెలుగుతో పాటు తమిళ .. మలయాళ భాషల్లో ఆమె స్టార్ హీరోయిన్ గా తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇటీవల ఆమె నిర్మాతగా కూడా మారిపోయింది. విఘ్నేశ్ శివన్ తో కలిసి 'రౌడీ పిక్చర్స్' బ్యానర్ పై సొంతంగా సినిమాలను నిర్మిస్తోంది. ఈ మధ్య కాలంలో ఆమె ఈ బ్యానర్ పై వరుస సినిమాలను నిర్మిస్తూ ఉండటం విశేషం. గతంలో చెన్నై కి చెందిన 'చాయ్ వాలే' బేవరేజ్ బ్రాండ్ లో నయనతార – విఘ్నేశ్ శివన్ కొంత పెట్టుబడి పెట్టారు. అలాగే మరికొన్ని వ్యాపారాల్లో వాళ్ల ఇన్వెస్ట్ మెంట్స్ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నయనతార కొత్త బిజినెస్ లోకి ఎంట్రీ ఇచ్చింది. డెర్మటాలజిస్ట్ అయినా రేణిత రాజన్ తో కలిసి ఆమె ఒక బ్యూటీ రిటైల్ బ్రాండ్ ను ప్రారంభించింది. ఇలా నెమ్మదిగా తన వ్యాపారాలను విస్తరిస్తూ నయనతార ముందుకు వెళుతోంది. ఇప్పటి కథానాయికలకు ముందు చూపు ఎక్కువ. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టాలనే విషయం వాళ్లకి బాగా తెలుసు. అందువల్లనే క్రేజ్ ఉండగానే బిజినెస్ లు మొదలుపెట్టేస్తున్నారు. కొంతమంది కథానాయికలు రెస్టారెంట్ బిజినెస్ .. మరికొందరు గోల్డ్ జ్యూయలరీ .. ఇంకొందరు డైమండ్స్ జ్యూయలరీ .. జిమ్ బిజినెస్ .. ఇలా ఎవరికి నచ్చిన బిజినెస్ లలో వారు పెట్టుబళ్లు పెడుతున్నారు. సినిమాలు లేనప్పుడు తమకి ఆదాయం వచ్చే మార్గాలను సిద్ధం చేసుకుంటున్నారు. దాహం వేసినప్పుడు బావి తవ్వుకోవడం మొదలుపెట్టకూడదనే సూత్రాన్ని బాగానే వంటబట్టించుకున్నారు.

## సర్కారు వారి పాట వాయిదాపై క్లారిటీ ఇదే..!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ అండ్ స్టైలిష్ ఎంటర్టైనర్ చిత్రం "సర్కారు వారి పాట". భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం ఇప్పుడు షూటింగ్ ఆల్ మోస్ట్ కంప్లీట్ చేసేసుకుంది. అయితే ఈ చిత్రం పై గత కొన్ని రోజులు నుంచి ఓ షాకింగ్ రూమర్ వైరల్ అవుతుంది. ఆల్రెడీ సంక్రాంతి బరిలోనుంచి వాయిదా పడిన ఈ చిత్రం మళ్ళీ ఏప్రిల్ 1 రిలీజ్ డేట్ నుంచి కూడా వాయిదా పడిందని ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఇప్పుడు దీనిపై ఒక క్లారిటీ తెలుస్తుంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం అయితే ఈ రూమర్స్ లో ఎలాంటి నిజం లేదట. ఆన్ టైం సినిమా ల్యాండ్ అవుతుందని టాక్. మరి దీనిపై ఓ అధికారిక క్లారిటీ వస్తే మొత్తం అంతా సెటిల్ అవుతుందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి సంగీతం థమన్ అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## జాక్వెలిన్ ప్రోగ్రామ్ పై సల్మాన్ ఖాన్ క్లారిటీ



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఎప్పుడు ఎవరికి మద్దతుగా నిలుస్తాడో ఎవరికీ అర్థం కావడం లేదు. గతంలో జియా ఖాన్ ఆత్మ హత్య వివాదంలో ఇరుక్కున్న ఆదిత్య పంచోలీ తనయుడు సూరజ్ పంచోలికి అండగా నిలిచి అందరి ఆశ్చర్యానికి గురిచేశాడు. తాజాగా మరోసారి అలాంటి పనికి సల్మాన్ ఖాన్ పూనుకోవడం పలువురిని షాక్కు గురిచేస్తోంది. ఇటీవల మనీలాండరింగ్ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొని వార్తల్లో నిలిచిన శ్రీలంకన్ బ్యూటీ తన స్నేహితురాలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్కు సల్మాన్ ఖాన్ అండగా నిలవడం పలువురికి విస్మయాన్ని కలిగిస్తోంది. సల్మాన్ ఖాన్ ద బాంగ్ టూర్ కోసం ఇటీవల రియాద్ కు బయలు దేరాడు. ఈ కార్యక్రమంలో పలువురు బాలీవుడ్ కు చెందిన సినీ తారలు ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ఈ పర్యటన ఈ శనివారం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లైవ్ కాన్సర్ట్ లో బాలీవుడ్ కు చెందిన కొంత మంది క్రేజీ తారలు అలరించనున్నారు. ఇందులో సల్మాన్ ఖాన్ స్నేహితురాలు జాక్వెలిన్ కూడా వుండటం గమనార్హం. ఇటీవలే మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న జాక్వెలిన్ ఇటీవలే ఈడీ ముందు హాజరైంది కూడా. గత వారం ఈడీ విచారణకు జాక్వెలిన్ని పిలిచింది కూడా. ఈ నేపథ్యంలో ఈ టూర్ లో జాక్వెలిన్ పాల్గొనడం అసాధ్యం అనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఈ కాన్సెర్ట్ లో జాక్వెలిన్ పాల్గొంటుందని తను పాల్గొనకపోతే ఆ స్థానంలో తాను డ్యాన్స్ చేస్తానని సల్మాన్ ఖాన్ క్లారిటీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. రియాద్ లో మీడియాతో మాట్లాడిన సల్మాన్ ఖాన్ .. జాక్వెలిన్ ఖచ్చితంగా ఈ ఈవెంట్ లో పాల్గొంటుందని స్పష్టం చేశాడు. ఈ టూర్లో శిల్పాశెట్టి సయీ మంజ్రేకర్ సోహైల్ ఖాన్ ప్రభుదేవా సునీల్ గ్రోవర్ కమాల్ ఖాన్ మనీష్ పాల్ ఆయుష్ శర్మ పాల్గొంటున్నారు.

## సప్తగిరి "గూడుపుఠాణి" రిలీజ్ డేట్ వచ్చేసింది..!




నవ్వుల రారాజు సప్తగిరి కమెడీయన్గా పరిచయమై ఆ తర్వాత హీరోగా మారాడు. 'సప్తగిరి ఎక్స్ప్రెస్', 'సప్తగిరి ఎల్ఎల్బీ' అనే సినిమాల్లో సప్తగిరి హీరోగా నటించినా ఈ సినిమాలు కామెడీ జానర్లోనే తెరకెక్కించడంతో సప్తగిరి ఫేట్ కమెడీయన్గా ఉండిపోయింది తప్పా హీరోయిజానికి మారలేదు. అయితే సప్తగిరి తాజాగా కె.ఎం.కుమార్ దర్శకత్వంలో "గూడుపుఠాణి" సినిమాలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమా ద్వారా సప్తగిరి ఫేట్ హీరోగా మారబోతుందేమోనని అనిపిస్తుంది. ఈ సినిమాలో సప్తగిరి సరసన నేహా సోలంకి కథానాయికగా నటిస్తుంది. ఎస్.ఆర్.ఆర్. ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీనివాసరెడ్డి, రమేశ్ యాదవ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఈ నెల 25న విడుదల కాబోతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు రఘు కుంచె ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్రను పోశించాడు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com